


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 15TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 169 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 15 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 169 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పాక్‌ను కుమ్మేశారు

ఏడు వికెట్లతో టీమిండియా ఘనవిజయం



# జూబ్లీహిల్స్.. మనదే!

## కాంగ్రెస్‌కే అనుకూలమని సర్వేలన్నీ చెబుతున్నాయ్

అయినా ఉప ఎన్నికను తేలిగ్గా తీసుకోవద్దు.. ఇక్కడ గెలుపుతో గ్రేటర్‌లోనూ బలపడతాం
భవిష్యత్తుకూ ప్రోత్సాహకంగా ఉంటుంది.. సానుభూతినే నమ్ముకున్న బీఆర్ఎస్
నగర అభివృద్ధికి ఆ పార్టీ చేసిందేమీ లేదు.. హైదరాబాద్ అభివృద్ధిలో బీజేపీ పాత్రే లేదు
పార్టీ కేంద్రీకృతంగా ప్రచారం చేయండి.. సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై డివిజన్ ఇన్‌చార్జుల సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం



హైదరాబాద్, సెప్టెంబరు 14 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి తాజా సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అయినా ఆషామాషీగా తీసుకోవద్దని, గెలుపే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయాలని ఆ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్‌చార్జులకు సూచించారు. జూబ్లీహిల్స్‌లో గెలుపుతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ కాంగ్రెస్ పార్టీ బలపడుతుందన్నారు. భవిష్యత్తు పాలనకు ఇది ప్రోత్సాహకంగా ఉంటుందని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీకి మరింత ఉత్సాహాన్నిస్తుందని అన్నారు. హైదరాబాద్ శివారు జిల్లాలపైనా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఆ నియోజకవర్గ పరిధిలోని డివిజన్లకు వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లను ఇన్‌చార్జులుగా కాంగ్రెస్ నియమించిన సంగతి తెలిసిందే. ఆదివారం వారితో సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సమావేశమయ్యారు. తొలుత డివిజన్ ఇన్‌చార్జుల నుంచి ముఖ్యమంత్రి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రణాళికలను ప్రాథమ్యాల వారీగా

## అభివృద్ధి పథంలో ఏపీ



- అంధకారం నుంచి వెలుగుల వైపు రాష్ట్రం
-గాడిలో పెడుతున్న కూటమి.. వైపీసీ హయాంలో అవినీతి, అరాచకం
-అసమర్థ పాలనతో అడుగంటిన అభివృద్ధి.. మోదీ సంస్కరణలతో దేశ
-ఆర్థికం బలోపేతం.. అమరావతికి అన్ని విధాలా సహకరిస్తాం
-చంద్రబాబు, పవన్ నేతృత్వం సూపర్.. 2047 నాటికి విశ్వగురుగా
భారత్: జేపీ నడ్డా.. విశాఖలో 'సారథ్యం యాత్ర' ముగింపు సభ

**విశాఖపట్నం, సెప్టెంబరు 14:** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అంధకారం నుంచి వెలుగు దిశగా తీసుకువెళ్తోందని, అభివృద్ధిలో వెనుకబడిన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ పరుగులు పెట్టిస్తోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా అన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పీవీఎన్ మాధవ్ 'సారథ్యం' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర నిర్వహించారు. ఆదివారం విశాఖపట్నంలోని రైల్వేమైదానంలో 'సారథ్యం యాత్ర' ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నడ్డా మాట్లాడుతూ, ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అంధకారంలో కూరుకుపోయిందని, అవినీతి, అసమర్థ, అరాచక పాలన సాగించారని, అభివృద్ధి అడుగంటిందని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అసమర్థ పాలన,

## హైదరాబాద్‌లో వర్ష బీభత్సం..

### ముగ్గురు వ్యక్తులు గల్లంతు



హైదరాబాద్ : ఆదివారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని ఉరిమిన వాన ఒక్కసారిగా నగరాన్ని అతలాకుతలంచేసింది. వేళ్ల సేపట్లో కురిసిన కుండపోత వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఒక గంట వ్యవధిలోనే 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదై, నగర రహదారులు చెరువులను తలపించేలా మారిపోయాయి. ప్రజలు నడకకూ, వాహనదారులు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

**నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు..ఒకరి మృతి**

ఈ వర్ష విపత్తు కొన్ని కుటుంబాలకు కలకలంగా మారింది.

## వివాహ గమ్యస్థానంగా తెలంగాణ

మంత్రి జూపల్లి కృష్ణారావు



## గ్రూప్ 1పై కేటీఆర్ కుట్ర

**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా గ్రూప్-1 ఉద్యోగాలు రాకూడదని కేటీఆర్ కుట్ర పన్నుతున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఎలాగూ ఇవ్వలేదని, గ్రూప్ పరీక్షలూ పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లు గ్రూప్-1 పోస్టులను అమ్ముకున్నారని, ఒక్కో అ?భ్యర్థి దగ్గర రూ.3కోట్లు తీసుకుని ఎంపిక చేశారని కేటీఆర్



## దుకాణాల్లో జీఎస్టీ తగ్గింపు బోర్డులు తప్పనిసరి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల



## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై స్పందించని ప్రభుత్వం

### కాలేజీలు బంద్‌కు సిద్ధం

.. తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ఉద్రిక్తత పెరుగుతోంది. బకాయిలు చెల్లించాలని కోరుతూ ఆందోళన బాట పట్టిన ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అంచనాకు మించిన స్పందన లభించింది. "ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉంది, బకాయిల చెల్లింపులకు ఒక్క పైసా కూడా లేదు" అని రాష్ట్ర ఆర్థిక మంత్రి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేయడం యాజమాన్యాల్ని ఆశ్చర్యానికి గురి చేసింది.

**రూ.3,500 కోట్లు బకాయి కనీసం రూ.1,200 కోట్లు ఇప్పుడైనా ఇవ్వండి**

శనివారం భట్టి విక్రమార్కను కలిసి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు తమ డిమాండ్లు ఉంచారు. మొత్తం బకాయిలు రూ.3,500 కోట్లు ఉన్నాయని పేర్కొంటూ, కనీసం



# జూబ్లీహిల్స్.. మనదే!

వివరించారు. సానుకూల దృక్పథంతో ముందుకెళ్లాలని, పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా, కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్న నమ్మకాన్ని కల్పించాలన్నారు. ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సానుభూతినే నమ్ముకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల పాలనలో హైదరాబాద్ అభివృద్ధికి ఆ పార్టీ చేసిందేమీ లేదన్నారు. ఇక హైదరాబాద్ అభివృద్ధిలో బీజేపీకి ఎటువంటి పాత్ర లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇన్‌చార్జులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వ్యక్తి కేంద్రీకృతంగా కాకుండా.. పార్టీ కేంద్రీకృతంగానే ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రచారంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌పై, ఆయన కుటుంబంపై విమర్శలు చేయవద్దని, కేసీఆర్, కేటీఆర్‌లనే లక్ష్యంగా చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికను ప్రభుత్వానికి సంబంధించిన ఎన్నికగా తీసుకోవాలని, పార్టీని గెలిపించాల్సిన గురుతర బాధ్యత ఇన్‌చార్జులపై ఉందన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై తాను ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటానని చెప్పారు. అభ్యర్థి ఎంపిక అధిష్ఠానం పరిధిలో ఉందని సీఎం తెలిపారు. ప్రత్యేక బృందాలు.. అభిప్రాయ సేకరణ చేస్తున్నాయన్నారు.

## పాక్‌ను కుమ్మేశారు

దేశమంతటా బాయ్‌కాట్ డిమాండ్ గట్టిగా వినిపిస్తున్న వేళ.. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను టీమిండియా కోలుకోలేని దెబ్బకొట్టింది. తమతో ఆట అంత సులువు కాదని చాటి చెబుతూ ఆసియా కప్‌లో పాక్‌పై విజయభేరి మోగించింది. స్పిన్నర్లు కుల్దీప్, అక్షర్ బంతితో చెలరేగితే.. బ్యాటింగ్‌లో అభిషేక్ మెరుపు ఇన్నింగ్స్‌కు సూర్య కుమార్, తిలక్ జత కలవడంతో పాక్ నిర్దేశించిన స్వల్ప స్కోరును భారత్ సులువుగా ఛేదించింది.

దుబాయ్: ఆసియాకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు దూసుకెళ్తోంది. పాకిస్థాన్‌పై తమ ఆధిపత్యాన్ని చాటుకుంటూ ఆదివారం గ్రూప్ 'ఎ'లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. సూర్యకుమార్ (37 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 47 నాటౌట్) అజేయంగా నిలిచాడు. తాజా టోర్నీలో భారత్‌కిది వరుసగా రెండో విజయం. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు చేసింది. ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ (44 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 40), షహీన్ అఫ్రీది (16 బంతుల్లో 4 సిక్సర్లతో 33 నాటౌట్) ఆకట్టుకున్నారు. స్పిన్నర్ కుల్దీపనకు మూడు.. అక్షర్, బుమ్రాలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో భారత్ 15.5 ఓవర్లలో 3 వికెట్లకు 131 పరుగులు చేసి నెగ్గింది. అభిషేక్ (13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 31), తిలక్ (31 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 31) రాణించారు. సయిూమ్‌కు 3 వికెట్లు లభించాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా కుల్దీప్ యాదవ్ నిలిచాడు. ఇక.. గతంలో మాదిరిగా ఈ మ్యాచ్‌పై అభిమానుల్లో అమితోత్సాహం కనిపించలేదు. అలాగే దుబాయ్ స్టేడియాన్ని కమ్మేసే సెలెబ్రిటీల హంగామాగానీ అసలే కనిపించలేదు.

%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

దూకుడుతో మొదలు..

స్వల్ప ఛేదనను భారత్ మెరుపు వేగంతో ఆరంభించడంతో పవర్‌ప్లేలోనే సగం స్కోరందుకుంది. ఇన్నింగ్స్ తొలి రెండు బంతులనే ఓపెనర్ అభిషేక్ శర్మ 4,6గా మలిచాడు. అటు గిల్ (10) తర్వాతి ఓవర్‌లోనే రెండు వరుస ఫోర్లు సాధించినా సయిూమ్ అయూబ్ క్యారమ్ బాల్‌కు స్టంపౌట్ అయ్యాడు. ఇక షహీన్ ఓవర్‌లో అభిషేక్ మరోసారి 4,6తో ధాటిని కనబర్చాడు. అయితే తను కూడా సయిూమ్ అయూబ్‌కే చిక్కాడు. నాలుగో ఓవర్‌లో రెండు వరుస ఫోర్లు సాధించిన అభిషేక్ లాంగాఫలో అఫ్రాఫకు క్యాచ్ ఇచ్చాడు. ఇక తిలక్ ఆరో ఓవర్‌లో 13 రన్స్ అందించడంతో జట్టు 61/2 స్కోరుతో పటిష్ట స్థితిలో నిలిచింది. అనంతరం స్పిన్నర్లు అబ్రార్, సుఫియాన్ కట్టడి చేయడంతో సూర్య, తిలక్ కాసేపు ఆచితూచి ఆడారు. అయితే డ్రింక్స్ బ్రేక్‌కు ముందు తిలక్ 6,4తో బ్యాట్‌కు పనిజెప్పాడు. చక్కగా కుదురుకున్న ఈ జోడీని మళ్లీ సయిూమ్ విడదీశాడు. 13వ ఓవర్‌లో అద్భుతంగా టర్న్ అయిన బంతికి తిలక్ బౌల్డ్ కావడంతో, మూడో వికెట్‌కు 56 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఈ దశలో సూర్య వేగం పెంచాడు. గతంలో పాక్‌పై ఎన్నడూ 20o రన్స్ దాటని తను ఈసారి ఆ అడ్డంకిని అధిగమిస్తూ వరుస ఫోర్లతో చెలరేగాడు. దూబే (10 నాటౌట్)తో కలిసి నాలుగో వికెట్‌కు అజేయంగా 34 రన్స్ జోడించిన సూర్య ఓ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు.

దెబ్బతీసిన స్పిన్నర్లు

టాస్ గెలిచిన పాక్ జట్టు కెప్టెన్ సల్మాన్ భారీ స్కోరు సాధించాలనే ఆలోచనతో బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కానీ అతడి వ్యూహం దారుణంగా బెడిసికొట్టింది. క్రీజులోకి దిగిన ప్రతీ బ్యాటర్ ఎదురుదాడికి దిగే ప్రయత్నంలో చకచకా పెవిలియన్‌కు చేరారు. భారత స్పిన్‌త్రయం ఆరు వికెట్లను నేలకూల్చగా.. ఓపెనర్ ఫర్హాన్ ఒక్కడే దీటుగా ఆడాడు. అయితే ఆఖర్లో షహీన్ షా చెలరేగి ఊరటనిచ్చాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ సయిూమ్ అయూబ్‌ను హార్దిక్ గోల్డెన్ డకౌట్ చేశాడు. ఇక రెండో ఓవర్‌లో మహ్మద్ హారిస్ (3)ను బుమ్రా అవుట్ చేయడంతో ఆరు పరుగులకే పాక్ రెండు వికెట్లు కోల్పోయింది. ఈ స్థితిలో మరో ఓపెనర్ ఫర్హాన్, ఫఖర్ జమాన్ (17) జోడీ ఆదుకునే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా ఫర్హాన్ భారత బౌలర్లను ఇబ్బంది లేకుండా ఎదుర్కొన్నాడు. మూడో ఓవర్‌లో ఫఖర్ రెండు ఫోర్లతో 13 రన్స్ వచ్చాయి. ఇక బుమ్రా రెండు వరుస ఓవర్లలోనూ ఫర్హాన్ రెండు సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. వాస్తవానికి పాక్‌తో ఆడిన చివరి ఐదు టీ20ల్లో బుమ్రా కనీసం ఒక్క సిక్సర్‌ను కూడా ఇవ్వలేదు. వీరి జోరుతో పవర్‌ప్లేలో జట్టు 42/2 స్కోరుతో ఫర్వాలేదనిపించింది. కానీ ఆ తర్వాత స్పిన్నర్ల రాకతో పాక్ కష్టాలు పెరిగాయి. కాస్త కుదురుకున్న ఫఖర్ జమాన్‌ను అక్షర్ అవుట్ చేయడంతో మూడో వికెట్‌కు 39 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కెప్టెన్ సల్మాన్ (3)ను కూడా అక్షర్ అవుట్ చేయగా, 13వ ఓవర్‌లో కుల్దీప్ వరుస బంతుల్లో హసన్ (5), నవాజ్ (0)లను వెనక్కి పంపాడు. మరో ఎండ్‌లో ఓపిగ్గా క్రీజులో నిలిచిన ఫర్హాన్‌ను సైతం కుల్దీప్ దెబ్బతీయడంతో పాక్ 83 రన్స్‌కే 7 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో వంద పరుగులు కూడా కష్టమే అనిపించింది. అయితే షహీన్ షా వచ్చీ రావడంతోనే భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. ఆఖరి ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లతో 16 రన్స్ అందించాడు. దీంతో పాక్ కాస్త పోరాడగలిగే స్కోరందుకుంది. అలాగే జట్టు మొత్తంగా 63 డాట్ బాల్స్‌ను ఆడడం గమనార్హం.

## అభివృద్ధి పథంలో ఏపీ

వారసత్వ రాజకీయాలు, అవినీతిని ప్రజలు చూశారన్నారు. ఎన్‌డీఏ పాలనలో జవాబుదారీతనం, సమస్యలపై తక్షణ స్పందనను గుర్తించిన ప్రజలు తమకు అండగా ఉంటున్నారని నడ్డా పేర్కొన్నారు.

అభివృద్ధిలో ఏపీ పరుగులు

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలనలో సూపర్‌గా ఉందని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని నడ్డా తెలిపారు. రాష్ట్రంలో వేల కిలో మీటర్ల హైవేల నిర్మాణం జరుగుతోందని, 3,300 గ్రామాలకు రోడ్ల నిర్మాణం, రూ.3,334 కోట్లతో 32 మునిసిపాలిటీల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. 15 పోర్టులు, 8 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తూ అభివృద్ధికి ఏపీ చిరునామాగా మారిందన్నారు. రూ.625 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఓర్వకల్లు విమనాశ్రయం అందుబాటులోకి రానుందన్నారు. అమరావతి నిర్మాణానికి సహకారం అందిస్తున్నామన్నారు. అనకాపల్లి జిల్లా పూడిమడక వద్ద రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్, నక్కపల్లి మండలంలో రూ.వేల కోట్లతో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటవుతున్నాయని చెప్పారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని నడ్డా సూచించారు.

అన్నివిధాలా సహకారం

కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందని కేంద్ర పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. ప్రధాని మోదీకి రాష్ట్రంపై ఎంతో ప్రేమ ఉందని, విశాఖకు వచ్చినప్పుడు రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని చెప్పారు. స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,500 కోట్ల ప్యాకేజీ ఇచ్చి ఆదుకున్న ఘనత ఎన్‌డీఏ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రూ.1.35 లక్షల కోట్లతో నక్కపల్లి ప్రాంతంలో మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తో మేలు: మాధవ్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, బీజేపీని అన్ని ప్రాంతాలకు విస్తరించి, అన్ని వర్గాలకు చేరువ చేసే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 'సారథ్యం యాత్ర'ను నిర్వహించినట్టు చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని అందించే ఏకైక ప్రభుత్వం ఎన్‌డీఏనని పేర్కొన్నారు.

## తీరు మారాలి!

నివేదికలు పంపాలని అమరావతి నుంచి కలెక్టర్లపై ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటోంది. నివేదికలు పంపించడంపైనే కలెక్టర్లు కష్టపడుతున్నారు. కొత్తగా, సొంతంగా పనిచేయడానికి వారికి సమయం దొరకడం లేదు. ఇక మండల, గ్రామస్థాయి సిబ్బందికి దశ, దిశ చూపడం.. వారి పనితీరును సమీక్షించే అవకాశం చాలా మందికి రావడం లేదు. ఈ పరిస్థితి ఇలా కొనసాగినంత కాలం.. అభివృద్ధి, అద్భుతాలు అన్నవి కేవలం కలెక్టర్లు పంపే నివేదికల్లోనే ఉంటాయి. ఈ పరిస్థితి మారాలంటే ఆచరణ సాధ్యంకాని నివేదికలు కోరడం ఆపేయాలి. పనికొచ్చే అంశాలపైనే నివేదికలు అడగాలి. అలాగే కలెక్టర్ల పనితీరును ప్రతి నాలుగు నెలలకోసారి సమీక్షిస్తుండాలి. గ్రామాలు, పట్టణాల సందర్శన, అభివృద్ధి కొలమానంగా వారి ప్రతిభను గుర్తించాలి. అప్పుడే పరిస్థితుల్లో మార్పు వస్తుంది.

– ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి

ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ పాలనాధిపతి అయితే... జిల్లాకు కలెక్టర్ సర్వోన్నతాధికారి. ముఖ్యమంత్రి రోజులో కనీసం నాలుగైదు సమావేశాలు–సమీక్షలు చేస్తున్నారు. వీలు చూసుకొని జిల్లాల పర్యటనలకు వెళ్లి నేరుగా ప్రజలను కలుస్తున్నారు. మరి 35–40 మండలాలుండే ఓ జిల్లా కలెక్టర్ పరిస్థితి ఎలా ఉందంటే.. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌లపై రోజువారీగా రివ్యూ మీటింగ్‌లు.. శాఖల వారీగా ప్రభుత్వానికి కలర్‌ఫుల్ పీపీటీలు, అభివృద్ధి లెక్కలు పంపించడం.. ఇంకా జీవీఏ లెక్కలు తయారు చేసి నివేదించడం.. జిల్లాలకు వీఐపీలు, ప్రభుత్వ పెద్దలు వస్తే వారికి ప్రొటోకాల్ చూడటం! దాదాపు చాలా జిల్లాల కలెక్టర్ల పరిస్థితి ఇంతే. ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర శాఖల కార్యదర్శుల కార్యాలయాలకు నివేదికలు పంపించడమే వారికి ప్రధాన పనిగా ఉంటోంది. ప్రజాక్షేత్రంలోకి వెళ్లడం, సామాన్య, పేద ప్రజలతో మమేకం కావడం, పల్లెనిద్ర చేయడం, సంక్షేమ హాస్టళ్ల సందర్శన, గ్రామీణ ప్రగతిపై స్వీయపర్యవేక్షణ చేయడం అనేది చాలా మంది కలెక్టర్లకు సాధ్యపడటం లేదు. సమయం చాలడం లేదు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు కలెక్టరేట్ తప్ప పల్లెముఖం చూడని అధికారులు కూడా కొందరున్నారు. ఇలాగైతే ప్రజాజీవితంలో, గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో మార్పులు తీసుకొచ్చేదెలా? ప్రతిభావంతులైన కలెక్టర్ల పనితీరు ఎలా బయటకు వస్తుంది? ప్రజలతో మమేకం కాని కలెక్టర్లు, అధికారులతో అభివృద్ధి ఎలా పరుగులు తీస్తుంది? ఆశించిన ఫలితాలు ఎలా వస్తాయి? ఇన్ని ప్రశ్నల నేప?థ్యంలో కూటమి సర్కారు నాలుగో విడత కలెక్టర్ల సమావేశాలను సోమవారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహించేందుకు సన్నద్ధమైంది.

ముఖ్యమంత్రి ఆదేశించినా..

గత సమావేశంలో కలెక్టర్లకు ప్రభుత్వం ఇచ్చిన టాస్కులు, వాటి ఫలితాలపై చర్చతో పాటు రానున్న రోజుల్లో చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తాజా సమావేశంలో చర్చించనున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన మూడు కలెక్టర్ల సమావేశాల్లో ముఖ్యమంత్రిచంద్రబాబు అనేక ఆదేశాలు ఇచ్చారు. పలు కీలక నిర్ణయాలు తీసుకొని వాటిని అమలు చేయాలని ఆదేశించారు. అందులో అత్యంత కీలకమైనవే అమలు కాలేదు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి సాగనంపడానికి ప్రధాన కారణాల్లో భూ సమస్య ఒకటి. రీ సర్వే సంబంధిత సమస్యలు రావడం, పాస్‌పుస్తకాలపై జగన్ బొమ్మలేసి తప్పులతడక సమాచారం ఇవ్వడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రభుత్వం మారి 15 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కారం కాలేదు. రైతులకు రాష్ట్ర అధికార చిహ్నంతో కూడిన పాస్‌పుస్తకాలు అందలేదు. భూమి కొలతల సమస్యలు తీరలేదు. సర్వే, సబ్‌డివిజన్ సమస్యలేవీ పరిష్కారం కాలేదు. ఈ విషయాలపై కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటన చేసి, రైతులను కలిసి మాట్లాడిన సందర్భాలు మచ్చుకు ఒక్కటి కూడా లేవు. భూ అక్రమాలపై చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం తొలి సమావేశంలోనే ఆదేశించారు. రెండో సమావేశంలో మరోసారి గుర్తుచేశారు. ప్రస్తుతం నాలుగో సమావేశం జరగబోతోంది. అయినా ఈ విషయంలో ఇటు రెవెన్యూ, అటు ప్రభుత్వంలో ఇసుమంతైనా కదలిక లేదు.

నివేదికలు, గణాంకాలతో కుస్తీలు

ముఖ్యమంత్రి, ఆయన కార్యాలయం, ప్రభుత్వ విభాగాలు కలెక్టర్ల నుంచి ఇబ్బడిముబ్బడిగా నివేదికలు కోరుతున్నారు. వీటిని తయారు చేయించే పనిలో కలెక్టర్లు, అధికారులు నిమగ్నమైపోతున్నారు. ప్రభుత్వం దృష్టికి ఏదైనా సమస్య వచ్చిందంటే చాలు వెంటనే కలెక్టర్ నుంచి నివేదిక కోరుతున్నారు. ఆ నివేదిక రూపొందించడం కోసం కలెక్టర్లు తమ జిల్లా పరిధిలోని అధికారులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు ఇదే అంశంపై సంబంధిత విభాగం కార్యదర్శి లేదా విభాగాధిపతి తమకు మరో నివేదిక పంపించాలని కలెక్టర్లను కోరుతున్నారు. అటు ప్రభుత్వానికి, ఇటు సంబంధిత విభాగానికి కలర్ ఫుల్ రిపోర్టు పంపగానే.. ప్రభుత్వం మరి కొన్ని అంశాలపై నివేదికలు కోరుతోంది. దీంతో కలెక్టర్లు వాటిపైనే చాలావరకు దృష్టి కేంద్రీకరించాల్సి వస్తోంది. ఇలా వారంలో ఏడు రోజులూ నివేదికలు, గణాంకాలతో కుస్తీలు పట్టడంతోనే కలెక్టర్లకు సరిపోతోంది. కలెక్టర్లు కోరిన డేటా ఇవ్వడం, నివేదికలు తయారు చేసి అందించడంలోనే జిల్లా స్థాయి అధికారుల పుణ్యకాలం గడిచిపోతుంది. ఇక వారు గ్రామ, పట్టణ ప్రాంతాల సందర్శనకు వెళ్లడం, అక్కడి ప్రజలతో మమేకమవడం, స్థానిక సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం చూపడం అనేది ఓ మిథ్యగానే ఉంటోంది. ఓ జిల్లా కలెక్టర్ సమయం చూసుకొని ఏదో ఒక పల్లెకు రాత్రి నిద్రకు వెళ్లి, అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారా అంటే.. లేదనే సమాధానం వస్తోంది. నిజానికి జీవీఏ లెక్కలు అనేవి రోటీన్‌గా తయారయ్యేవి. ఆ లెక్కలే గ్రామాలు, పట్టణాల అభివృద్ధిని సూ చించలేవు. పేదరిక నిర్మూలన, సంక్షేమం, గ్రామ, పట్టణ ఆర్థిక, సామాజిక అభివృద్ధి అసలైన కొలమానాలు. కానీ ప్రభుత్వం జీవీఏ లెక్కలపైనే ఎక్కువ ఫోకస్ పెడుతోంది. దీంతో కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు వీటిపైనే దృష్టిపెడుతున్నారు. వాస్తవానికి జిల్లాకు కలెక్టర్ సర్వోన్నతాధికారి. ప్రభుత్వానికి జవాబుదారీగా ఉంటూనే సొంతంగా ఆలోచించి పనిచేయగలగాలి. కానీ ప్రభుత్వం నుం చి వస్తున్న ఒత్తిళ్లు, నివేదికల టార్గెట్‌లు కొందరు కలెక్టర్లకు శక్తికి మించిన భారంగా ఉంటోంది. రోజులో ఎక్కువ సమయం దీనికే కేటాయించాల్సి వస్తో ంది. దీంతో జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బందికి దశ, దిశ చేయలేకపోతున్నారని ఓ సీనియర్ ఐఏఎస్ అభిప్రాయపడ్డారు. కలెక్టర్లు ఎక్కువగా ప్రజాక్షేత్రంలో ఉండాలి. ప్రజల దగ్గరకు వెళ్లి, వారితో కలిసి పనిచేయాలి. ఆఫీసులకు తక్కువగా పరిమితం కావాలి. నిజమైన సమీక్షలు గ్రామాలు, పట్టణాల అభివృద్ధిని రియల్‌టైమ్‌లో చూపించాలి. అంతేకానీ నిరంతరం మారే జీవీఏ లెక్కల ఆధారంగా నివేదికలతో కుస్తీ పట్లు పట్టమని చెప్పరాదు. అలాంటి వాటిపై దృష్టి పెట్టి విలువైన సమయాన్ని వృథా చేయరాదు. పల్లెలు, పట్టణాల సందర్శన, ప్రజలతో మమేకం కావడం, ప్రజా సమస్యల పరిష్కారం, పల్లెనిద్ర, సంక్షేమ హాస్టళ్ల సందర్శన వంటి వాటిపై కలెక్టర్లకు టాస్కులు ఇవ్వాలి. అభివృద్ధిలో స్పష్టమైన టార్గెట్‌లు ఇవ్వాలి. తనను కలెక్టర్ గమనిస్తున్నారని గ్రామ, మండల స్థాయి అధికారికి భయం ఉండాలి. అలాగే, తనను ప్రభుత్వం వాచ్ చేస్తోందని కలెక్టర్‌కు భయం ఉండాలి. కొందరు కలెక్టర్లు సూపర్ బాస్‌లుగా, తాము జిల్లాకు సీఎం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

## హైదరాబాద్‌లో వర్ష బీభత్సం..

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు వ్యక్తులు నాలాల్లో పడిపోవడం దురదృష్టకరం. వీరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి ఆచూకీ ఇప్పటికీ తెలియదు. అధికారుల గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

మామా, అల్లుళ్ల విషాదం

హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అఫ్జల్‌సాగర్ నాలాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మామ ఒకరు ప్రమాదవశాత్తు నాలాలో పడిపోవడంతో, ఆయనను రక్షించేందుకు అల్లుడు ప్రయత్నించాడు. అయితే వరద ప్రవాహం బలమైనదిగా ఉండడంతో, మామ, అల్లుడు ఇద్దరూ కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ రంగప్రవేశం చేసి గాలింపు చర్యలు ప్రారంభించాయి.

మరోపక్క ముషీరాబాద్ ప్రాంతంలో సన్నీ (24) అనే యువకుడు నాలా పక్కనున్న గోడపై కూర్చొని ఉన్నాడు. అయితే, వర్షానికి తడిచిన ఆ గోడ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో యువకుడు నాలాలో పడిపోయి కొట్టుకుపోయాడు. సమాచారం అందిన వెంటనే సహాయ సిబ్బంది చేరుకుని యువకుడిని బయటకు తీసే ప్రయత్నాలు చేసినా, అతను అప్పటికే మృతి చెందాడు.

నగరంలో జలదిగ్బంధం రహదారులు చెరువుల్లా

వర్షానికి యూసఫ్‌గూడ, షేక్‌పేట, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, అమీర్‌పేట, ఎల్బీనగర్, కాప్రా వంటి ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా నీటితో నిండిపోయాయి. భారీగా వరద నీరు రోడ్లపై చేరడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. ట్రాఫిక్ గంటల తరబడి నిలిచిపోయింది. ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

అధికారులు రంగంలోకి మేయర్ పరిశీలన

బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో వరద నీరు నిలిచిపోయిన ప్రాంతాలను జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి స్వయంగా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ విపత్కర పరిస్థితిని తక్షణమే అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హవామాన శాఖ మరో 2%–%3 రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. %+నవీజ%, పోలీస్ శాఖలు ప్రజలకు కొన్ని సూచనలు చేశాయి.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై స్పందించని ప్రభుత్వం

టోకెన్లు జారీ అయిన రూ.1,200 కోట్లను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ మొత్తాన్ని ఇచ్చినట్లయితే సోమవారం నుంచి ప్రారంభించబోయే కాలేజీల బంద్‌ను ఉపసంహరించుకుంటామని ప్రకటించారు.

"పైసా లేదు.. నేనేం చేయలేను": భట్టి నిస్సహాయత

విజ్ఞప్తికి భట్టి విక్రమార్క స్పందిస్తూ, ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తున్నామని, ఖజానాలో అదనంగా డబ్బు మిగలడంలేదని చెప్పారు. "రీయింబర్స్‌మెంట్ చెల్లింపుపై నేను ఏమీ చేయలేను. ఇవ్వడానికి పైసా కూడా లేదు. ఇంకేం చేయమంటారో మీరే చెప్పండి" అని ఆయన వ్యాఖ్యానించినట్టు సమాచారం. దీంతో కళాశాలల ప్రతినిధులు తీవ్రంగా నిరాశ చెందినట్టు తెలుస్తోంది.

మరోవైపు భిన్నమైన హామీలు

బంద్‌పై అంతిమ నిర్ణయం త్వరలో

తర్వాత, ప్రతినిధులు మంత్రులు శ్రీధర్‌బాబు మరియు ప్రభుత్వ సలహాదారు వేంకట నరేందర్ రెడ్డిని వేర్వేరుగా కలిశారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూసుకుంటామని, సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వేంకట నరేందర్ రెడ్డి కూడా, బకాయిలను విడతలవారీగా చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## దుకాణాల్లో జీఎస్టీ తగ్గింపు బోర్డులు తప్పనిసరి

చెన్నై, సెప్టెంబరు 14

: దుకాణాల్లో జీఎస్టీ తగ్గింపు వివరాలకు సంబంధించిన బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అన్ని రాష్ట్రాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా ఈ నెల 22 నుంచి జీఎస్టీ పన్ను తగ్గింపు అమల్లోకి వస్తుందని చెప్పారు. ఆదివారం చెన్నైలో 'వికసిత్ భారత్ దిశగా పన్నుల సంస్కరణలు' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ 350కి పైగా వస్తువుల ధరలు గణనీయంగా తగ్గేలా జీఎస్టీ తగ్గించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని పూర్తి స్థాయిలో అమలయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గతంలో నాలుగు కేటగిరీలు (5, 12, 18, 28)గా విధించిన పన్నులను ప్రస్తుతం రెండు కేటగిరీలకు (5, 18 శాతం) కుదించామని చెప్పారు. దీంతో 140 కోట్లమంది ప్రజలు పన్నుభారం నుంచి ఉపశమనం పొందుతారని వివరించారు.

## వివాహ గమ్యస్థానంగా తెలంగాణ

హైదరాబాద్, సెప్టెంబరు 14 :

పెళ్లి వేడుకలను జరిపించేందుకు తెలంగాణ ప్రముఖ 'వివాహ గమ్యస్థానం'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్‌లోని అక్షయ కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ(టీసీఈఐ) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నాలుగో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.దేశంలో పెళ్లిళ్ల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రపంచం మొత్తం భారత్‌ను వెడ్డింగ్ డెస్టినేషన్‌గా చూస్తోందని, అలాంటి సమయంలో రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో వివాహ వేడుకల హబ్ నిలపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.

## గ్రూప్ 1పై కేటీఆర్ కుట్ర

ఆరోపణలపై ఆదివారం ఒక ప్రకటనలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపికైన అభ్యర్థుల్లో ఎవరి తల్లిదండ్రులకైనా రూ. 3 కోట్లు పెట్టే స్తోమత ఉందా అని ప్రశ్నించారు. రాజకీయ దురుద్దేశంతోనే ప్రభుత్వంపై కేటీఆర్ నిందలు వేస్తున్నారన్నారు. గ్రూప్ –1 పరీక్షపై బీఆర్ఎస్ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఎంపికైన అభ్యర్థులు, కాంగ్రెస్ శ్రేణులకు తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో మీడియాతో వారు మాట్లాడుతూ.. నిరుద్యోగుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, వారి న్యాయబద్ధమైన పోరాటాలను గౌరవిస్తుందని అన్నారు. ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వెల్లడించారు.

# బీసీలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ

**కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేసి బీసీ సభ, బీసీల కోసం పోరాటం చేయాలి.**
**బిసి భావజాలాన్ని గ్రామ గ్రామానా తీసుకెళ్తున్నాం.**
**ప్రముఖ సామాజికవేత్త సబ్బాని వెంకట్,**





**కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్:**
కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ రాజ్యాధికార సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు, సామాజికవేత్త సబ్బని వెంకట్ హాజరై..బీసీ లను ఉద్దేశించి వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు బీసీలను మోసం చేసిందని కేటీఆర్ తన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేసి బీసీని వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించి బీసీ సభ నిర్వహించాలని, బీసీల కోసం పోరాటం చేయాలని వెంకట్, చిరంజీవులు అన్నారు... బీసీ రాజ్యాధికార సభ కోసం సమావేశం ఏర్పాటు చేశామని.. దీని ముఖ్యదేశం గత 75 సంవత్సరాలుగా బీసీలు ఎంతో నష్టపోతున్నారని ఇకనైనా మేల్కొని బీసీలు నష్టపోకుండా వారి హక్కులను సాధించే దిశగా పోరాటం చేయాలని.. వారు ఆత్మన్యూనత భావాన్ని వదిలి చైతన్యంతో పోరాడావలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఇప్పటికే బీసీలలో చైతన్యం నింపడం కోసం కోసం వివిధ పుస్తకాలు ఆర్టికల్స్ ను రాసినట్టు గుర్తు చేశారు. అదేవిధంగా గ్రామ గ్రామాన గడపగడపన బీసీ బావాజాలాన్ని తీసుకువెళ్లినట్టు తెలిపారు. గతంలో హైదరాబాదులో తాజ్ కృష్ణ హోటల్లో బీసీలందరూ కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని.. ప్రభుత్వానికి కులగణన చేయాల్సిందిగా డిమాండ్ చేయడంతో ప్రభుత్వం దిగివచ్చినదని .. అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు పోరాటం చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో పొందుపరచాలని వారు డిమాండ్ చేశారు. ఒక వ్యక్తికి పార్టీ అధ్యక్ష పదవి , లేదా ముఖ్యమంత్రి పదవి వస్తే బీసీలందరికీ న్యాయం జరగదని , మారుమూల పల్లె లో ఒక బీసీ నాయకుడికి కూడా పదవులు లభిస్తేనే న్యాయం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా 42 శాతం రిజర్వేషన్ అంశం రాజ్యాంగంలో 9 వ షెడ్యూలులో చేరిస్తేనే పార్టీలను , ప్రభుత్వాన్ని నమ్మగలం అని వెంకట్ గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో .. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, సబ్బని వెంకట్ తో పాటు.. బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉరుమల్ల విశ్వం,
ఎమ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి
ప్రసన్న హరికృష్ణ, కరీంనగర్ జిల్లా బిసిఐఎఫ్ నాయకులు ఇప్పనపెల్లి సాంబాన్ చొప్పదండి మాజీ జెడ్పీటీసీ తో పాటు 1000 మంది
బిసి మేధావులు పాల్గొన్నారు.

## పాల్వాయి వెంకటరెడ్డి పరామర్శించిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్ :-**
కాట్రపల్లి గ్రామంలోని గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకుని హాస్పటల్ నుండి డిశ్చార్జి అయిపోయి ఇంటి వద్ద ఉంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు పాల్వాయి వెంకట్ రెడ్డి ని పరామర్శించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, టిపిసిసి సభ్యులు గుగులోతు నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు దయాకర్,శ్రీనివాస్ రెడ్డి,చాగంటి యాదగిరి,గ్రామ కమిటీ ఉప అధ్యక్షులు పుట్టా ప్రభాకర్,సోలాపురం సంజీవరెడ్డి, తదితరులు ఉన్నారు.

## పట్టపగలే మహిళా దారుణ హత్య



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 14 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం పన్నూరులో ఆదివారం పట్టపగలే దారుణం జరిగింది. వకీల్పల్లె ఫ్లాట్స్లోని సీసీ రోడ్డులో వివాహిత పూసల రమాదేవీ హత్యకు గురైంది. మంచిర్యాల వాసి రమాదేవీ ఏడాది నుంచి భర్త కృపాకర్తో దూరంగా ఉంటోంది. ఇటీవల అత్తింటికి రాగా వారితో గొడవ పడింది. ఈ క్రమంలో అత్తింటి ముందే విగతజీవిగా కనిపించింది. అయితే కుటుంబ కలహాలతోనే ఆమెను భర్త, అత్తమామ హత్య చేశారా లేదా అనేది తెలియాల్సుంది. వీరంతా పరారీలో ఉన్నారు.

**కుటుంబ కలహాలతో భార్యను హత్య చేసి పరారైన భర్త**
కుటుంబ కలహాలు దారితీస్తే ప్రాణాలను బలిగొనాల్సిన స్థాయి వస్తుందో మరోసారి బయటపడింది. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వకీల్పల్లి ఫ్లాట్స్ ఆదివారం మధ్యాహ్నం విషాదంతో నిండిపోయి. పూసాల కృపాకర్ తన భార్య రమాదేవి (35) పై కత్తితో దాడి చేసి హత్య చేయడం ప్రాంతంలో కలకలం రేపింది. ప్రేమ వివాహం చేసుకున్న ఈ దంపతుల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. ఆ వివాదాలే చివరికి రమాదేవి ప్రాణాలను కబళించాయి. ఆదివారం మధ్యాహ్నం మళ్లీ వాగ్వాదం చెలరేగగా, కృపాకర్ అదుపు కోల్పోయి కత్తి దూసి భార్యను పొడిచాడు. అక్కడికక్కడే ఆమె కుప్పకూలగా, కృపాకర్ మాత్రం నేరం చేసి ఎటూ చూడకుండా పరారయ్యాడు. సమాచారం అందుకున్న రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ బృందం సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించింది. కుటుంబ కలహాలే హత్యకు మూల కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఎస్ఐ తెలిపారు. పోలీసులు నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ప్రారంభించారు.

# సెప్టెంబర్ 17 ప్రతి బూత్ లో జాతీయ జెండా ఎగరాలి.

**బిజెపి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్**



**కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్:**
ఇల్లందకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో సేవా పక్షం-2025 మండల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యాశాలకు హాజరైన ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు మొదలుకొని అక్టోబర్ 2 గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వరకు 15 రోజులపాటు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సేవా పక్షం-2025 లో భాగంగా సెప్టెంబర్ 17 రోజున మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 సంవత్సరాల పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. విశ్వకర్మ జయంతి అదేవిధంగా సెప్టెంబర్ 25 వ తేదీన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నాయకులు నరేంద్ర మోడీ చెప్పిన విధంగా అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం ప్రతి బూత్ లో ప్రతి కార్యకర్త మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలియజేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు ప్రధాన క్రీడలలో లేదా ఏదైనా దేవాలయాల్లో స్వయంగా కార్యకర్తలు అందరూ కలిసి శుభ్రపరిచే కార్యక్రమం చేయాలని కోరారు. అక్టోబర్ రెండున గాంధీ జయంతి సందర్భంగా ఖాది వస్త్రాల ప్రచార కార్యక్రమాలు మహాత్మ గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలు ఇందులో భాగంగా నిర్వహిస్తామని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ సేవా కార్యక్రమాలతో, మోడీ పరిపాలన దక్షతతో జనాలను ఆకర్షించిందని అని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో ఏ ఎన్నిక వచ్చిన ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కు బిజెపి అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని ప్రజలు బిజెపి వైపే చూస్తున్నారు. బిజెపి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ డంకా మోగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవ పక్షం-2025 మండల కన్వీనర్ గుత్తికొండ రాంబాబు,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త శ్రీనివాస్,నల్ల లింగారెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, తడిగోప్పుల రమేష్, రావుల విజయ్ బాబు, మురహరి గోపాల్, మండల కో కన్వీనర్ తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి , ఇంగిలే రమేష్, జంగం సమ్మయ్య,గురుకుంట్ల సంజీవ్, వడ్లకొండ జలపతి, తిప్పరబోయిన సమ్మయ్య, ఏడ్ల రమేష్, మాదాసు మొగిలి,రామ్ శివ, బి గణేష్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

**ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు**



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి /సెప్టెంబర్14/ అక్షరంన్యూస్:**
నిరుపేదల వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా ని లుస్తుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ రా వు అన్నారు ఆదివారంఎల్లారెడ్డి పట్టణ కేం ద్రంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో నియోజకవర్గంలోనిసదాశివనగర్ రాజంపే ట రామారెడ్డితాద్వాయిమండలాలకు చెం దిన 53 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల కు17,57,500ల చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పే దల వైద్యానికి సిఎంఆర్ఎఫ్ పథకం భరో సా కల్పిస్తూ ఆదుకుంటుందని అన్నారు ఎ ల్ ఓసి చెక్కులపంపిణీలోఎల్లారెడ్డినియోజ కవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉం దని అన్నారు ప్రభుత్వం అందిస్తున్న ఆరో గ్య సహాయ పథకాలు ఎన్నో కుటుంబాల కు జీవనాధారంగా మారుతున్నాయని వై ద్య అవసరాలకోసంనియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటాన ని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో అధికా రులు కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

## బిజేపి సేవ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**సేవ పక్షం మండల కన్వీనర్, బోగోజు నాగేశ్వర చారి**



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్ :-**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మహబూబాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు ఆదేశానుసారం కేసముద్రం బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి మహబూబాబాద్ జిల్లా నాయకులు తుంపిల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రియతమా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని 17 సెప్టెంబర్ మొదలుకొని 15 రోజుల పాటు జాతీయ స్థాయిలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సేవా పక్షంలో స్వచ్ఛభారత్.భారత దేశాన్ని డ్రగ్ ఫ్రీ దేశంగా,భారత దేశ యువకులను మత్తుపదార్థలకు బానిస అవ్వకుండా,మాదకద్రవ్య రహిత దేశంగా భారతదేశాన్ని రూపుదిద్దెందుకు చేసే ప్రయత్నంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా యువకులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓలం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి భువనగిరి ఉపేందర్,బేతి వెంకన్న, జాటోత్ సురేష్, రమేష్, మూడవత్ అశోక్, జాటోత్ సుమన్,మంగ వెంకన్న, జాటోత్ నరేష్, బొల్లోజు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం

**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 14/ అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణకేంద్రంలోని మైనారిటీ ఫంక్ష న్ హాల్ లో మొహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలా ద్ ఉన్ నబీ నీ పురస్కరించుకొని ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించి న రక్తదానశిబిరం విజయవంతమైంది రక్తదాన శిబి రంలో రక్తదాతల నుండి 22 యూనిట్ల రక్తాన్ని సేక రించినట్లు ముస్లింవెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డిరక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్ తెలిపారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ యావత్తు మానవాళికి శాం తి సందేశాన్ని అందించిన మహమ్మద్ ప్రవక్త జన్మది న సందర్భంగారక్తదానశిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని రక్తదానశిబిరాన్నిఏర్పాటు చేసి న ముస్లింవెల్ఫేర్ కమిటీఅధ్యక్షుడు గయాజుద్దీన్ తో పాటు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపా రుఈ కార్యక్రమంలో సయ్యద్ మీర్ అజీజుర్రహ్మాన్ ముకర్రం అహ్మద్ పాషా తదితరులు కమిటీ సభ్య లు ముస్లిం మత పెద్దలు యువకులు పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయి విజ్ఞానమేల లో సత్తా చాటిన జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థి.

## కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా బహుమతి అందజేత

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్:**
తేదీ 12,13, 14వ తేదీల్లో కామారెడ్డిలో జరిగిన శ్రీ సరస్వతీ విద్యాపీఠ రాష్ట్రస్థాయి విజ్ఞానమేలలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ జమ్మికుంట విద్యార్థిని చిరంజీవి సుకాషి వ్యోమిక, 6వ తరగతి బాలవర్గ ( అండర్ 14) బేసుథ్ ఆన్ సోలార్ ఎనర్జీ విభాగంల ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఈ విద్యార్థినిని, శిక్షకులు (ఆచారి) సౌందర్య మాతాజీని పాఠశాల ప్రబంధకారిణి, సమితి సభ్యులు, పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ఆచార్య బృందం అభినందించారు.




## మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలం అమీనాపురంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, హాస్టల్లోని డైనింగ్ హాల్,స్టోర్ గది,కిచెన్ షెడ్,పరిసరాలను పరిశీలించారు.పిల్లలకు షెడ్యూలు ప్రకారం సూచించిన విధంగా బ్రేక్ ఫాస్ట్,లంచ్,డిన్నర్,వైద్య పరీక్షలు,ప్రతి సబ్జెక్టు పై అవగాహన డిజిటల్ తరగతులు క్రీడా సాంస్కృతిక విభాగాలలో శిక్షణలో అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా ఎమ్మార్వో వివేక్,ఎంపీడీవో జె.క్రాంతి వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, మండల వ్యవసాయ అధికారి వెంకన్నతదితరులు ఉన్నారు.



# అస్సాంలో 5.8 తీవ్రతతో భూకంపం..



## బెంగాల్‌లోనూ ప్రకంపనలు

డిస్పూర్: అస్సాంలో ఆదివారం నాడు భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.8గా నమోదైంది. ఉదల్‌గిరి జిల్లాకు 16 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని సంబంధిత అధికారులు గుర్తించారు. భూమికి 5 కిలోమీటర్ల లోతున ఇది సంభవించినట్టు అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో పశ్చిమ బెంగాల్, భూటాన్‌లోనూ ప్రకంపనలు వచ్చాయి.

అస్సాంలో భూకంపం సంభవించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారని, పలువురు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారని తెలుస్తోంది. పరిస్థితిని డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందాలు చురుకుగా సమీక్షిస్తున్నాయి. కాగా, ఈ ఘటనలో ఎవరూ గాయపడినట్టు సమాచారం లేదని, తమ టీమ్‌లు అప్రమత్తంగా ఉన్నాయని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

పరిస్థితిని సమీక్షిస్తున్నాం: సీఎం

ఉదల్ గిరిలో 5.6 తీవ్రతతో భూకంపం సంభవించిందని, అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం ఉందని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ  సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని తెలిపారు. అస్సాంలో భూకంపం సంభవించిందని, ప్రజల భద్రత కోసం ప్రార్థిస్తున్నానని కేంద్ర మంత్రి, మాజీ ముఖ్యమంత్రి సర్బానంద్ సోనోవాల్ సోమాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్నారు.

# భర్తకు భారం కాకూడదనీ..

## 13వ ఫ్లోర్ నుంచి దూకేసిన తల్లీకొడుకు..!

### కన్నీరుపెట్టిస్తున్న సూసైడ్ నోట్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14: నవమాసాలు మోసి కన్న తల్లికి బిడ్డలను పెంచడం భారం కాదు. వారికి రెక్కలు వచ్చి, తమ కాళ్లపై నిలబడేంత వరకు అన్నీ తానై చూసుకుంటుంది. కానీ ఓ వయసు వచ్చాక తల్లిదండ్రుల అవసరం పిల్లలకు తీరిపోయి.. సొంతంగా తమ ప్రయాణం సాగిస్తుంటారు. కానీ ఆ బిడ్డకు మాత్రం వయసు ఎంత వచ్చినా తల్లిపైనే ఆధారపడ్డాడు. మానసిక, శారీరక సమస్యలతో బాధపడుతున్న కొడుకు కోసం కర్పూరంలా కరిగిపోయింది ఆమె. కానీ ఇతర పిల్లల మాదిరిగా బతకలేక కొడుకు పడుతున్న బాధను చూడలేక, తమ కోసం రెక్కలుముక్కలు చేసుకుంటున్న భర్త కష్టం తాళలేక దారుణ నిర్ణయం తీసుకుంటుంది. మానసిక వికలాంగుడైన కుమారుడితో సహా ఆత్మహత్య చేసుకుని ఈ లోకం వీడింది ఆ తల్లి. ఈ విషాద ఘటన నోయిడాలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే..

సాక్షి చావ్లా అనే మహిళ భర్త దర్పణ్ చావ్లా, కుమారుడు దక్ష (11) కలిసి గ్రేటర్ నోయిడాలోని ఏస్ సిటీలో ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తోంది. భర్త దర్పణ్ చార్టర్డ్ అకౌంటెంట్. కుమారుడు దక్షకు పుట్టినప్పటి నుంచి మానసిక ఎదుగుదల లేదు. ఖరీదైన చికిత్స చేయించినా కుమారుడి పరిస్థితి ఎంతకూ మెరుగుపడకపోవడంతో సాక్షి తీవ్ర మనోవేదనకు గురైంది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం ఆమె, కొడుకు దక్షను తీసుకుని తమ అపార్ట్‌మెంట్ 13వ అంతస్తు నుంచి కుమారుడితో సహా దూకి ఆత్మహత్య చేసుకుంది. సంఘటన సమయంలో భర్త ఇంట్లోనే వేరే గదిలో ఉన్నాడు. వారి అరుపులు విని బాల్కనీలోకి పరుగులు తీసిన దర్పణ్ అప్పటికే తన భార్య కుమారుడితో సహా నేలపై రక్తం మడుగులో పడి ఉండటం చూసి కన్నీరుమున్నీరయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఆత్మహత్యకు ముందు సాక్షి రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అందులో 'మేము ఈ లోకాన్ని విడిచి వెళ్తున్నాం. క్షమించండి. మేము ఇకపై మిమ్మల్ని ఇబ్బంది పెట్టకూడదని అనుకుంటున్నాము. మా కారణంగా మీ జీవితం నాశనం కాకూడదు. మా మరణానికి ఎవరూ బాధ్యులు కాదు. మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్న కుమారుడి వల్ల తీవ్ర వేదనకు గురవుతున్నట్లు సూసైడ్ నోట్‌లో సాక్షి తెలిపింది. తమ కోసం భర్త దర్పణ్ ఎన్నో ఇబ్బందులు పడుతున్నాడని, భర్తను ఇబ్బంది పెట్టలేక ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొంది. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సెంట్రల్ నోయిడా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శక్తి అవస్థి అన్నారు.

## నా మేధస్సు విలువ నెలకు

# రూ. 200 కోట్లు

### డబ్బుకు కొదవలేదు



నాగపూర్: పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ వాడకంపై సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతుండటం, ఈ చర్చ ద్వారా వ్యక్తిగత లబ్ధి పొందారంటూ తనపై వస్తున్న ఆరోపణలపై కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన మేధస్సు విలువ నెలకు రూ.200 కోట్లు అని, ఆర్థిక ప్రయోజనాల కోసం దిగజారే ప్రసక్తే లేదని చెప్పారు. నాగపూర్‌లోని అగ్రికోస్ వెల్ఫేర్ సొసైటీ కార్యక్రమంలో గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు.

'ముందుగా ఒక మాట చెప్పనీయండి. ఇదంతా సొంత సంపాదన కోసం చేయడం లేదు. నేను చెప్పకుంటే మీరు మరో రకంగా ఆలోచించవచ్చు. నాకు పుష్కలంగా ఆదాయం ఉంది. నా మెదడు విలువ.. నెలకు రూ.200 కోట్లు. నాకు డబ్బుల కొరత లేదు' అని అన్నారు. తన కుమారులకు తాను ఐడియాలు ఇస్తుంటానని, అవకతవకలకు ఎప్పుడూ పాల్పడేది లేదని స్పష్టం చేశారు.

ఈ-20 పెట్రోల్ వాడకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుండటంపై చర్చ జరుగుతుండగా, గడ్కరీపై కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇథనాల్‌పై ప్రభుత్వ విధానం వల్ల కేంద్ర మంత్రి కుమారులు ప్రయోజనం పొందారని, ఇందువల్లే ఇథనాల్ ప్రొడక్షన్‌పై చురుగ్గా లాబీయింగ్ చేస్తున్నారని విమర్శించింది.

పెయిడ్ క్యాంపెయిన్

కాగా, ఇదంతా తనపై జరుగుతున్న 'పెయిడ్ సోషల్ మీడియా క్యాంపెయిన్'గా గడ్కరీ కొట్టిపేశారు. సోషల్ మీడియా ప్రచారం పెయిడ్ ప్రచారమని.. ఇథనాల్‌కు వ్యతిరేకంగా, రాజకీయంగా తనను టార్గెట్ చేసేందుకు జరుగుతున్న ప్రచారమని తెలిపారు.

# 11 స్టేషన్లు.. 17కి.మీ..

# రూ. 2,991 కోట్లు వ్యయం..

### మరో కొత్త మెట్రో రైల్ లైన్

: దేశంలోని ప్రధాన నగరాల్లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇక నోయిడా మెట్రో ఆక్వా లైన్‌ను గ్రేటర్ నోయిడా వెస్ట్ వరకు విస్తరించడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్ట్ పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు అనుమతి కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పొడిగింపు నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ ప్రాజెక్ట్ రెండు దశల్లో పూర్తవుతుంది. మొదటి దశలో మెట్రో లైన్‌ను సెక్టార్-51 నుండి సెక్టార్-2 వరకు నిర్మించనున్నారు. అలాగే రెండవ దశలో దీనిని గ్రేటర్ సెక్టార్-2 నుండి గ్రేటర్ సెక్టార్-5 వరకు విస్తరిస్తారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నాలుగు లక్షలకు పైగా ప్రజలు ప్రత్యక్ష ప్రయోజనం పొందుతారు. ప్రస్తుతం ఆక్వా లైన్ సెక్టార్-51 నుండి గ్రేటర్ నోయిడా డిపో వరకు నడుస్తుంది. దీనిని సెక్టార్-142 వరకు విస్తరించనున్నారు.

ఈ మెట్రో లైన్ మొత్తం పొడవు 17.435 కి.మీ ఉంటుంది. అలాగే ఇందులో 11 స్టేషన్లు ఉంటాయి. నోయిడాలో 3.33 కి.మీ మార్గం ఉంటుంది, దీనిలో 3 స్టేషన్లు నిర్మించనున్నారు. అదే సమయంలో గ్రేటర్ నోయిడాఇది 14.105 కి.మీ. మార్గాన్ని కలిగి ఉంటుంది. ఇందులో 8 స్టేషన్లు ఉంటాయి. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2,991.60 కోట్లు. ఇందులో నోయిడా 33 శాతం. గ్రేటర్ నోయిడా 67 శాతం ఖర్చు చేస్తుంది. ప్రతిరోజూ దాదాపు 1.23 లక్షల మంది ఈ మార్గంలో ప్రయాణించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆక్వా లైన్ నోయిడా సెక్టార్ 51 వద్ద ఢిల్లీ మెట్రోకు పరోక్షంగా అనుసంధానించబడి ఉంది.

ఆక్వా లైన్ నోయిడా మెట్రోలో భాగం. ఇది భారతదేశంలోని ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రాంతాలకు సేవలందించే వేగవంతమైన రవాణా వ్యవస్థ. ప్రస్తుత లైన్ నోయిడాలోని సెక్టార్ 51 నుండి గ్రేటర్ నోయిడాలోని డిపో వరకు నడుస్తుంది. ఈ ప్రతిపాదిత పొడిగింపు నెట్‌వర్క్‌ను మరింత మెరుగుపరచడానికి ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలపై నిర్మిస్తుంది.

ఈ ప్రాజెక్టుకు నిధుల ఏర్పాటు కూడా పూర్తయింది. భారత ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రెండూ 12.97-12.97 శాతం నిధులను ఇస్తాయి. దీనితో పాటు ప్లానింగ్ బోర్డు 44.98 శాతం, గ్రేటర్ నోయిడా అథారిటీ 10.04 శాతం, నోయిడా అథారిటీ 5 శాతం నిధులను ఇస్తాయి. కొంత భాగం నుండి కూడా వస్తాయి. ఈ విధంగా ప్రాజెక్ట్ నిధులు పూర్తవుతాయి.

మెట్రో మార్గంలో అనేక ముఖ్యమైన స్టేషన్లుసెక్టార్-51 ఇప్పటికే రన్నింగ్ స్టేషన్. దీనితో పాటు, సెక్టార్-61 ను ఇంటర్‌చేంజ్ హబ్‌గా మారుస్తారు. ఇతర స్టేషన్లలో సెక్టార్-70, సెక్టార్-122, సెక్టార్-123, గ్రేటర్ సెక్టార్-4, ఎకోటెక్-12, గ్రేటర్ సెక్టార్-2, గ్రేటర్ సెక్టార్-3, గ్రేటర్ సెక్టార్-10, గ్రేటర్ సెక్టార్-12, నాలెడ్జ్ పార్క్-5 ఉన్నాయి. ఈ స్టేషన్లు నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రజలకు ప్రయాణాన్ని సులభతరం చేస్తాయి.

నిర్మాణం త్వరలో ప్రారంభం:

ఈ ప్రాజెక్టును ప్రారంభించడానికి ముందుగా %ర×దీ% నుండి అనుమతి తీసుకోవాలి. దీని కోసం నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ మొదటి వారంలో ఒక ప్రజెంటేషన్ ఇవ్వవచ్చు. అన్నీ సజావుగా జరిగితే మూడు నెలల్లో నిర్మాణం ప్రారంభమవుతుంది. వచ్చే ఏడాది చివరి నాటికి సివిల్ పనులు పూర్తవుతాయి. దైనిక్ జాగరణ్ నివేదిక ప్రకారం.. గ్రేటర్ నోయిడా ఎక్స్‌టెన్షన్ ద్వారా కొత్త మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు నోయిడా మెట్రో రైల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మహేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నోయిడా, గ్రేటర్ నోయిడా మధ్య ట్రాఫిక్ సమస్యను తగ్గిస్తుంది. ప్రజలు వేగంగా, సౌకర్యవంతంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఈ ప్రాంత అభివృద్ధికి కూడా ఎంతో దోహదపడుతుంది.



## 14 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే

# అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ



విశాఖపట్నం: భారతీయ జనతా పార్టీ 14 కోట్ల మంది సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా నిలిచిందని పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఈ 14 కోట్ల మందిలో 2 కోట్ల మంది యాక్టివ్ మెంబర్లు ఉన్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం లో ఆదివారం నాడు జరిగిన పార్టీ ర్యాలీలో ఆయన ఈ విషయాలు తెలిపారు.

'ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ మనది. ఇందులో 14 కోట్ల మంది సభ్యులుగా ఉన్నారు. దేశంలోని 20 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. 13 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఉంది. దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అతి పెద్ద పార్టీ కూడా బీజేపీనే. పార్టీకి 240 మంది ఎంపీలు (%ూఆవీ ఝుఎప్తుు%) ఉన్నారు. సుమారు 1,500 మంది ఎమ్మెల్యేలు, 170కి పైగా ఎమ్మెల్సీలు ఉన్నారు' అని నడ్డా చెప్పారు.

మోదీ నాయకత్వంపై ప్రశంసలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై నడ్డా ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే పాలనను బాధ్యత కలిగిన, స్పందించే పాలనగా అభివర్ణించారు. గత 11 ఏళ్ల మోదీ నాయకత్వంలో సమర్థవంతమైన పనితీరుతోపాటు జవాబుదారీ ప్రభుత్వాన్ని అందించామని చెప్పారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15,000 కోట్లు సమకూర్చిందని చెప్పారు.

సైద్ధాంతిక పునాదులు కలిగిన పార్టీ నుంచి తాము వచ్చామని, గతంలో రాజకీయాలన్నీ కుటుంబం, అవినీతి, బుజ్జగింపు రాజకీయాల చుట్టూనే నడిచాయని కాంగ్రెస్ పార్టీపై నడ్డా విమర్శలు కురిపించారు. గత ప్రభుత్వాల హయాంలో ఎలాంటి అభివృద్ధి పనులూ జరగలేదని, మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని అన్నారు.

## ఇద్దరు పిల్లను చంపి భార్యాభర్తల

# ఆత్మహత్యాయత్నం..

బెంగళూరు, సెప్టెంబర్ 14: కర్ణాటకలోని బెంగళూరు రూరల్ జిల్లా హొసకోట్ తాలూకాలోని గోనకనహళ్లి గ్రామంలో శివ (32), మంజుల అనే దంపతులు నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. కొన్నేళ్ల క్రితం శివ ఓ ప్రమాదం కారణంగా ఇంటికే పరిమితమయ్యాడు. ఏ ఉద్యోగం చేయకుండా ఇంట్లోనే ఉండేవాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులకుతోడు భార్యపై అతడికి అనుమానం కారణంగా తరచూ దంపతుల మధ్య గొడవలు జరిగేవి. దీంతో గత కొంతకాలంగా ఈ జంట సూసైడ్ చేసుకోవాలని భావిస్తున్నారు. ఇద్దరూ చనిపోతే పిల్లలు అనాథలవుతారని భావించి తొలుత పిల్లలను చంపి, ఆపై తామిద్దరూ ఆత్మహత్య చేసుకోవాలని పథకం వేశారు. శనివారం పథకం అమలు చేయాలని భావించిన శివ, మంజుల.. అదే రోజు మధ్యాహ్నం కలిసి మద్యం సేవించారు. సాయంత్రం 4 గంటల సమయంలో తొలుత 11 ఏళ్ల కుమార్తె చంద్రకళ గొంతు కోసి చంపారు. ఆ తర్వాత నీళ్లలో తల ముంచి చనిపోయినట్టు నిర్ధారించుకున్నారు. అనంతరం ఏడేళ్ల కుమారుడు ఉదయ్ సూర్యను కూడా అదే విధంగా చంపారు. అనంతరం మంజుల ఉరి వేసుకోవడానికి ప్రయత్నించగా.. అనారోగ్యంతో వాంతి చేసుకున్న భర్త శివ సమీపంలోని షాపు నుంచి ఆహారం కొని తీసుకురావాలని చెప్పాడు. ఆమె తిరిగి వచ్చేసరికి శివ కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

ఇక మంజుల కూడా ఆత్మహత్య చేసుకునే ముందు తండ్రితో మాట్లాడాలనుకుంది. ఇంట్లో భర్త ఫోన్ లాక్ ఉండటంతో పొరుగింటి వారి ఫోన్‌లో తండ్రితో మంజుల మాట్లాడింది. ఆమె మాటలు విన్న ఇరుగుపొరుగు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే మంజుల ఇంటికి వెళ్లి చూడగా ఆమె పిల్లలు, భర్త శివ మృతి చెంది కనిపించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరు పిల్లలు, భర్త మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. మంజులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.



# అన్నదాతల యూరియా అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

**6.12లక్షల మెట్రిక్ టన్నులు పంపిన కేంద్రం..**
**1.76లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రంవద్ద నిల్వలు..**
**19,600వేల మెట్రిక్ టన్నులు పంపిణికి సిద్ధం..**
**బ్లాక్ మార్కెటులో రైతుల సబ్సిడీ యూరియా..**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధ్వజం.**

పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 14 అక్షరం న్యూస్

తెలంగాణా రాష్ట్రంలో యూరియాకోసం రైతులు పడుతున్న అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలే కారణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం కోరినట్లు 6.12లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంవద్ద 1.76 లక్షల యూరియా నిల్వలు ఉందని, అయినా యూరియా కొరత ఏర్పడటం సందేహాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ నేతలు వ్యాపారులతో కుమ్మక్కై యూరియాను బ్లాక్ మార్కెటుకు తరలించారని ఆరోపించారు. రాష్ట్రానికి సరిపడా నిల్వలు పంపించినారని ముఖ్యమంత్రి తెలుపగా, మంత్రులు మాత్రం ఆ నెపాన్ని కేంద్రంపై రుద్దే విఫల ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షా 85వేల మెట్రిక్ టన్నుల డిఏపి, 7లక్షల 20వేల మెట్రిక్ టన్నుల ఎన్పికెఎస్, 42వేల మెట్రిక్ టన్నుల ఎన్ఎస్పి సకాలంలో రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం సరఫరా చేసిందని సురేష్ రెడ్డి లెక్కలు బహిర్గతం చేశారు. రైతులకు యూరియా సరిగ్గా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారెంటీలు, 420హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రి తనకు ఆప్తుడని పదేపదే ప్రకటించే ఎమ్మెల్యే విజయరమణారావు నియోజ కవర్గంలో రైతులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిం చారు. గత బిఆర్ఎస్



ప్రభుత్వంలో సైతం యూరియా అడిగిన రైతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపించిన ఘనతను మూట గట్టుకుందని గుర్తు చేశారు. రైతుల కన్నీళ్ళతో కాలం వెళ్ళదీస్తున్న ఇరుపార్టీలకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, జిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కనుకుంట్ల జోగేందర్, బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ గణపతి అవార్డు కార్యక్రమంలో ఎస్సైకి గ్రామ పోలీసు అధికారికి ఘన సన్మానం



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 14 (అక్షరం న్యూస్)**

గ్రీన్ గణపతి అవార్డు కార్యక్రమం ఓదెల గ్రామంలో సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మరియు గ్రామ పోలీసు అధికారి రజితకు ఘనంగా సన్మానం చేసి అవార్డు సీల్డ్ లను అందించారు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల గ్రామంలోని ఆదివారం సదాశయా ఫౌండేషన్ మరియు పోత్కపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రీన్ గణపతి అవార్డ్స్ కార్యక్రమం సంయుక్తంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి వచ్చిన ఎస్ఐ దికొండ రమేష్ మరియు విలేజ్ పోలీస్ ఆఫీసర్ రజిత ల ఆధ్వర్యంలో గ్రీన్ గణపతి అవార్డ్స్ మండలంలోని 22 గ్రామాలకు అవార్డులను మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి ఎస్సై దీకొండ రమేష్చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల మాటలు వింటూ సమాజ హితమైన కార్యక్రమాలు పాల్గొని మరియు భక్తి భావన కలిగి ఉండాలని ఈ సందర్భంగా అవార్డుసు తీసుకుంటున్న మండలంలోని 22 గ్రామాల గణపతి మండపాల ఇన్చార్జిలకు అవార్డ్స్ అందించడం చాలా సంతోషంగా ఉందని ఎందుకంటే పర్యావరణాన్ని కాపాడి ప్రకృతిని పెంపొందించాలని ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు ఓదెల హనుమాన్ నగర్ కు చెందిన వినాయకుడికి ఉత్తమ గణపతి రావడం గొప్ప విషయమని అన్నారు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ పర్యావరణహితమైన మట్టి గణపతి వాడాలని ప్రకృతిని కాపాడుకుందాం అని పేర్కొన్నారు కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి కొంద్ర వేణు క్యాతం మల్లేశం మెరుగు సారంగం ఇప్పలపల్లి వెంకటేశ్వర్లు. అల్లం సతీష్ మేర్గు నాగరాజు బైరి సాయినాథ్ క్యాతం విజయసారధి శాతాల కుమారు ధాత రాకేష్ తదితరులు పాల్గొన్నారు వీరిని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ అభినందించారు



## పెద్దాడ వారి ఔదార్యం వనవాసికి వంట పాత్రలు వితరణ



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్/**

పెద్దాడ వెంకట గోపాలస్వామి శ్రీమతి పార్వతి శ్రీమతి ప్రమీల జ్ఞాపకార్థం వారి మనవడు ముప్పిరిశెట్టి జ్ఞానేశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి తల్లిదండ్రులు శేషారావు వరలక్ష్మీ దంపతులు వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యార్థి నిలయం విద్యార్థులకు ఒక పూట భోజనము మరియు వంట పాత్రలను వితరణ గా అందజేశారు. అనంతరం వనవాసి తెలంగాణ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి సరిహద్దున ఉన్న మారుమూల గిరిజన గ్రామాల ఆదివాసీ విద్యార్థులను అక్కున చేర్చుకొని వారికి సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలతో పాటు చక్కటి విద్యా బుద్ధులు నేర్పిస్తూ గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకు పాటు పడుతున్న వనవాసి కళ్యాణ పరిషత్ సేవలకు ముగ్ధులై హైదరాబాద్ వాస్తవ్యులైన శేషారావు వరలక్ష్మి దంపతులు విద్యార్థులకు అవసరమగు వంట పాత్రలను వితరణ గా అందజేశారని ఆమె అన్నారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన ప్రత్యేక కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జవ్వాది మొరళీ కృష్ణ ఉపాధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్ నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు కమిటీ సభ్యులు పొలిన రమాదేవి గ్రామీణ వైద్యులు బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గౌడా సంఘ యూత్ నూతన కమిటీ ఏర్పాటు ....



**కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్లమ్మ ఆలయం వద్ద ఉమ్మడి చెల్పూర్ గ్రామానికి సంబంధించిన గౌడ కుల యువకులు నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు కోసం అహర్నిశలు కష్టపడుతూ ఎన్ని ప్రభుత్వాలు మరీనా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోయేసరికి గౌడ కుల యూవత ఏకమై ఉమ్మడి చెల్పూర్ గ్రామపంచాయతీ లో గల చెల్పూర్ , శాలపల్లి , ఇందిరానగర్ , రాజపల్లి , కురుమపల్లి , గ్రామాలలోని యూవత ఒక్కటిగా నిలిచి నూతన గౌడ యూవత కౌండిన్య యూత్ అసోసియేషన్ అని నూతన కమిటీని ఏర్పాటు చేసుకొని ఉమ్మడి చెల్పూర్ గ్రామా పంచాయతీ పరిధిలో హోరా హోరీగా ఎలక్షన్ నిర్వహించారు . ఈ ఎలక్షన్ లో ఉమ్మడి చెల్పూర్ గ్రామా యూత్ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు , ఈ క్రమంలో 11 ఓట్ల మెజారిటి తో అధ్యక్షుడిగా గెలుపొందిన పంజాల గణేష్ , ఉపాధ్యక్షుడిగా మోడెమ్ శివ ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి గా పంజాల అరవింద్, కోశాధికారిగా పంజాల శివ కుమార్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా గుడెల్లి రమేష్, నగునూరి అనిల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చెల్పూర్ గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

## నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ.



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 14 అక్షరం ప్రతినిధి**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ సతీమణి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ పెద్దలు బండారు దత్తాత్రేయ శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ గారు త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం సచ్‌దేవ స్కూల్‌లో డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం ఎన్టీపీసీ టిటిఎస్ పరిధిలోని సచ్‌దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో డ్రాయింగ్ & పెయింటింగ్ పోటీలు ఆదివారం ఉదయం గంటలకు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్టీపీసీ జీఎం (ఓ & ఎమ్) మనీష్ అగర్వాల్, ప్రత్యేక అతిథులుగా డిప్యూటీ జీఎం (హెచ్ఆర్) ప్రతాప్ కిశోర్, అసిస్టెంట్ మేనేజర్ (హెచ్ఆర్) వినీత్, సచ్‌దేవా ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ మహేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు విద్యార్థుల్లోని సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా కళాత్మక, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రావీణ్యం సాధించాలని సూచించారు. పోటీల్లో మొత్తం 800 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఏ బి సి డి నాలుగు విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీలలో వివిధ వయసుల పిల్లలు చురుకుగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు







కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి /సెప్టెంబర్14/ అక్షరంన్యూస్:
మొహమ్మద్ ప్రవక్త స.అ.స జన్మదినాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి ప ట్టణంలో ముస్లింసోదరులుఎల్లారెడ్డి ము స్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మీలాద్ ఉ న్ నబి వేడుకలను ఆదివారం ఘనంగా ని ర్వహించారు పట్టణంలోని ఉస్మానియా మ స్జిద్ నుండి పురవీధుల గుండా ప్రధాన చౌర స్తాల మీదుగా ర్యాలీ నిర్వహించారు భక్తి గీ తాలను ఆలపిస్తూ పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారుకార్యక్రమంలోభాగంగాముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ అనంత క రుణామయుడైన అల్లాహ్ సర్వ మానవాళి శ్రేయస్సు శాంతిని నెలకొల్పడం కోసం ఆఖ రి ప్రవక్త మహమ్మద్ స.అ.స సువస్సుకున్న ట్టు దైవగ్రంథమైన(ఖురాన్)లో చెప్పబడిం దని పేర్కొన్నారు మొహమ్మద్ స.అ.స చూ పిన అడుగుజాడల్లో ప్రతి ముస్లిం సోదరు లునడవాలనిసూచించారు పట్టణ కేంద్రం లోని షా అబ్బాస్ షా వలి దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం మైనారిటీ ఫంక్షన్ హాల్ లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ర్యాలీ సందర్భంగా పట్ట ణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీ నివాసులు సిఐ రాజిరెడ్డి పర్యవేక్షించారు పట్టణ ఎస్సై లు బి మహేష్ సుబ్రహ్మణ్యం చారి పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు మాజీ జె డ్పిటిసి షేక్ గయాజుద్దీన్ హబీబ్ జానీ స య్యద్ మీర్ ముక్తరం అజీజుర్రహ్మాన్ షేక్ శ కావత్ అలీ ముక్తరంఅలీ అహ్మద్ పాషా న యీమ్ సయ్యద్ ముబీన్ సయ్యద్ నజీబ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ టి పి సి గుర్తింపు ఎన్నికల్లో సిఐటియును గెలిపించండి!

## అవినీతి, కార్మిక వ్యతిరేక ఐఎన్టియుసి, బి ఎం ఎస్ ను ఓడించండి!: ఫ్రంట్ నేతలు బిక్షపతి ఉపేందర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ప్రాజెక్టులో ఎన్టీపీసీ ప్రాతినిధ్యం, స్థానిక గుర్తింపు ఎన్నికల్లో అవినీతి ఐ ఎన్ టి యు సి ని, కార్మిక వ్యతిరేక బిఎంఎస్ ను ఓడించాలని సిఐటియు హెచ్ఎంఎస్ ఫ్రంట్ నాయకులు బిక్షపతి ఉపేందర్ అన్నారు. ఈనెల 25న జరగనున్న గుర్తింపు యూనియన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడా రు. ఈసారి జరగనున్న ఎన్నికలు ఎన్టిపిసి ఉద్యోగుల జీతాలపై, జీవితాలపై ప్రభావం చూపే 2027 జనవరి నుండి వేతన సాధన చర్చలు జరగనున్నాయి. అందుకే ఈ ఎన్నికలు చాలా కీలకమైనవి. గత రెండు దఫాలుగా ఎన్నికల్లో గెలిచిన ఐ ఎన్ టి సి అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ ఉద్యోగుల ఓట్లతో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ,అవినీతికి అక్రమాలకు పాల్పడుతూ కార్మికులను యాజమాన్యాలకు బలి చేస్తున్నది. ప్రతి పనికి ఒక రేట్లు పెట్టి పైరవీలు చేస్తూ దండుకున్నారు. 40 ఏళ్ళ పోరాటాలు చేసిన భూ నిర్వాసితులు డబ్ల్యు జీరో ఉద్యోగంలో చేరి రెండు సంవత్సరాలు గడిచిపోయిన ప్రొబేషన్ పూర్తి ఉద్యోగంలో రెగ్యు రెగ్యులరైజ్ కానీ పరిస్థితికి ఐ ఎన్ టి యు సి దే బాధ్యత. ఈ ఎన్నికల్లో సిఐటియు గెలిస్తే వెంటనే డబ్ల్యూ0 ఉద్యోగులకు ప్రొబేషన్ కంప్లీట్ చేయించి రెగ్యులరైజ్ చేయిస్తాం. ఉద్యోగానంతరం పొందాల్సిన వైద్య సౌకర్యం పి ఆర్ ఎం ఎస్ వర్తించేలా మార్పులు తీసుకొస్తామని, విద్యార్హతలు ఉన్నవారికి ఫాస్ట్ ట్రాక్ ప్రమోషన్ పాలసీని అమలు చేయిస్తాం. కిందిస్థాయి ఉద్యోగాలో ఉన్నవారికి క్యారియర్ డెవలప్మెంట్ (సిడిపి) ప్రోగ్రాం ను అమలు చేయిస్తాము. రెగ్యులర్ ఉద్యోగాల నియామకాన్ని చేపట్ట కుండా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి తాత్కాలిక ఉద్యోగాలు నియమించుకోవడానికి వీలుగా స్టాండింగ్ ఆర్డర్స్ ని యజమాన్యానికి అనుకూలంగా సవరింపుపై బిఎంఎస్, ఐఎన్టీయూసీలు సంతకాలు చేసి కార్మిక వర్గానికి ద్రోహం చేశాయి. గత రెండు గఫాలుగా గెలిచిన ఐఎన్టీయూసీ ఉద్యోగుల దృష్టిలో భ్రష్టు పట్టి పోయింది. కార్మికుల్లో ఉన్న వ్యతిరేకత స్థాయి చూస్తే, ఈసారి ఏ యూనియన్ కి 60% ఓట్లు వచ్చే అవకాశం లేదు. అయితే గతంలో ఐఎన్టీయూసీ ఇద్దరు ప్రతినిధులు ఎన్టీపీసీకి వెళ్ళేవారు. కానీ ఈ పరిస్థితి మారిపోయింది. ఎవరికీ 60 శాతం వచ్చే అవకాశం లేదు. అందుకే ఐఎన్టీయూసీ,బి ఎం ఎస్లను ఓడించాలి. సిఐటియు అనుబంధ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ గుర్తు అయిన నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. హెచ్ఎమ్మెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ఉపేందర్ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో సిఐటియును హెచ్ఎంఎస్ బలపరుస్తుంది. గెలిచిన ఐఎన్టియుసి ఉద్యోగులకు చేసింది ఏమీ లేదు. టౌన్ షిప్ లో జరిగిన అనేక అభివృద్ధి పనులు జరిగినాయి అంటే ఫ్రంట్ ఆధ్వర్యంలో గుర్తింపులో ఉన్నప్పుడే జరిగాయి. కాకతీయ ఏసీ ఆడిటోరియం, ఫంక్షన్ హాల్ సాధించడం, రెండు ఏ టైప్ క్వార్టర్లను బీ టైపులో మాడిఫై చేయించడం, జ్యోతి ఫంక్షన్ హాల్ను ఏసీ ఫంక్షన్ హాల్గా తీర్చిదిద్దడం, ఉద్యోగులు కార్లు పెట్టుకోవడానికి క్వార్టర్ల ముందు షెడ్లు వేయించుకునే అనుమతిని సాధించింది సమయంలోనే జరిగింది. ఐ ఎన్ టి యు సి కాలంలో పైరవీలు, లంచాలు తప్ప అభివృద్ధి పట్టించుకున్న పాపాన పోలేదు. అందుకే అవినీతితో భ్రష్టు పట్టిన ఐ ఎన్ టి సి ని,బి ఎం ఎస్ ను ఓడించి హెచ్ఎంఎస్ బలపరుస్తున్న ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ యొక్క నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఉద్యోగులు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎన్ బిక్షపతి, కార్యనిర్వాక అధ్యక్షులు ఈ భూమయ్య, ప్రధాన కార్యదర్శి ఈదునూరి రాజేశ్వర్, కోశాధికారి జి బిక్షపతి, హెచ్ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ఉపేందర్, సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామచారి, హెచ్ ఎం ఎస్ నాయకులు పురుషోత్తం రాజు, టి అశోక్ పాల్గొన్నారు

# రామగుండం ఎన్ టి పి స ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తాం.... బి ఎం ఎస్ కు అవకాశం ఇవ్వండి...

## 14,000 మంది అధికారులు 4000 మంది ఉద్యోగులు .. ఎన్టిపిసి లో రిక్రూట్మెంట్ కల్పిస్తాం ...ఎన్ బి సి సభ్యుడు సుంకరి మల్లేష్



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఈ ఎన్నికల్లో బిఎంఎస్ కు అవకాశం ఇస్తే పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని కొత్తగా చేరిన ఉద్యోగులందరికీ అన్ని హక్కులు కల్పిస్తామని బి ఎం ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్టీపీసీ నెంబర్ సుంకరి మల్లేష్ అన్నారు.ఎన్ టి పి సి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టియుసి నాయకులు ఉద్యోగులకు అనేక వాగ్దానాలు చేసి గత ఎన్నికల్లో గెలుపొంది ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా కార్మికులను మోసం చేశారనిఆరోపించారు. ఆదివారం స్థానిక విఐపి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో గడచిన ఆరు సంవత్సరాల నుండి గుర్తింపు యూనియన్ గా కొనసాగుతున్న ఐ ఎన్ టి యు సి నాయకులు ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో పి ఆర్ ఎం ఎస్ అమలు చేస్తామని హామీ ఇచ్చి జారుకున్నారని అన్నారు, భూ నిర్వాసితులకు ఎన్ టి పి సి లో ఉద్యోగాలు ఆలస్యంగా రావడంతో వారికి కంపెనీ నిబంధనల ప్రకారం మెడికల్ సౌకర్యం లభించడం లేదని అన్నారు,దీనిని సాధించి అమలు చేస్తామని చెప్పి చేయలేకపోయిందని అన్నారు, వీటితో పాటు క్యారియర్ డెవలప్మెంట్ స్కీమ్ ఏర్పాటు చేసి పదోన్నతులను వెంటనే కల్పిస్తామని హామీ ఇచ్చి అందరికీ అమలు చేయలేదని అన్నారు, అదేవిధంగా ఎన్ టి పి సి ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిన ఐ ఎన్ టి యు సి అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు, ఎన్ టి పి సి ఉద్యోగులకు ప్రతి ఏటా ఇచ్చే ఎక్స్ గ్రేషియాను ఎగ్జిక్యూటివ్స్ తో సమానంగా ఇవ్వడం కోసం పిఆర్ పి ని అమలు చేయించడం కోసం దేశవ్యాప్తంగా గల ఎన్ టి పి సి ప్రాజెక్టుల్లో బి ఎం ఎస్ కార్మిక సంఘాలతో కలిసి పోరాడి సాధించామని అన్నారు దీంతో ప్రతి ఉద్యోగం ఏటా 4 లక్షల రూపాయల వరకు ఎక్స్ గ్రేషియా పొందుతున్నారని అన్నారు, బిఎంఎస్ ఆధ్వర్యం లో కార్మికులకు అనేక హక్కులు సాధించామని అన్నారు, ఎన్టిపిసి సంస్థలో గత కొద్ది సంవత్సరాల నుండి ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గుతుందని అన్నారు ప్రస్తుతం దేశవ్యాప్తంగా గల ఎన్టిపిసి ప్రాజెక్టుల్లో 4200 మంది ఉద్యోగులు ఉంటే 14 వేల మంది ఎగ్జిక్యూటివ్స్ ఉన్నారని మరో లక్ష మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు, ఎన్టిపిసి లో పెర్మనెంట్ ఉద్యోగాల నియామకాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు, ఎన్ టి పి సి ప్రాజెక్టుల నుండి రోజుకు83 వేల మెగావట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అన్నారు, సీనియర్ కార్మికులకు ఎన్ జి గ్రేడ్లు అమలు చేయాలని, డబ్ల్యు 0 కేటగిరీ కార్మికులకు పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టుల స్థానిక నిరుద్యోగ యువతకు నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని అన్నారు, కార్మికులకు సరిపడు క్వార్టర్లను అందుబాటులో తేవాలని తెలిపారు ఎన్టిపిసి సంస్థలో అవినీతిని పెరిగిపోతుందని దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఎన్ టి పి సి సంస్థ రాబోయే 7 నవంబర్ తో 50 సంవత్సరాలు పూర్తి చేసు కుంటున్న సందర్భంగా,75 వేల మెగావట్ల విద్యుత్ ఉత్పత్తి అధిగమించిన నేపథ్యంలో ప్రతి ఉద్యోగికి 50 గ్రాముల బంగారం 2 లక్షల నగదు అందజేయాలని కోరినట్లు తెలిపారు ఈ సమావేశంలో బిఎమ్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి,సాగర్ రాజు, చల్లా సత్యనారాయణ రెడ్డి,బండారు కనకయ్య పోగుల స్వామి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గొల్ల మహేష్ సతీష్ కుమార్ గాండ్ల కొమురయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు

# స్టడీ టూర్ కు బయలుదేరిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం

**వేరే రాష్ట్రాల్లో వ్యవసాయ మార్కెట్లు క్రయ విక్రయాల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్నాయి.**

**రైతుల కోసం వ్యవసాయ మార్కెట్లో తీసుకుంటున్న సౌకర్యాలపై అధ్యయనం -జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**





కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్:
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం స్టడీస్ టూర్ కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్.పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ దేశంలోని వివిధ మార్కెట్లను సందర్శిస్తూ అక్కడ రైతుల అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలు మార్కెట్ల యొక్క నిర్వహణ ఏ విధంగా కొనసాగిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ రైతుల సంక్షేమం కోసం ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వహించాలి. జమ్మికుంట మార్కెట్ లో రైతుల అభివృద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి. అనే విషయాలపై అధ్యయనం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు స్టడీ టూర్ కు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ స్టడీ టూర్ లో జమ్మికుంట కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం, వైస్ చెర్మన్ సతీష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు అందరం వెళ్తున్నట్లు చైర్మన్ తెలిపారు.

# కార్మికులు సంఘటితంగా ఉద్యమించి హక్కుల సాధన కోసం పోరాడాలి

## ౹బి ప్రదీప్ ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు






**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్ :**
–ఐఎఫ్టియు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల్లో రెండవ రోజు సూర్య శివాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో కామ్రేడ్ బి ప్రదీప్ మాట్లాడుతూసుమారు నాలుగున్నర దశాబ్దాల కార్మికోద్యమచరిత్ర కలిగిన ఐ.ఎఫ్.టి.యు చారిత్రాత్మకమైన బలమైన కార్మికోద్యమాలను నిర్మించింద నీ అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి కార్మికవర్గ సమస్యలపై స్థానికంగానూ రాష్ట్ర స్థాయిలోనూ స్వతంత్ర పోరాటాలను చేపట్టి కార్మికులకు విజయాలను సాధించి పెట్టింద ని మరోవైపు ఐక్య కార్యాచరణ ఉద్యమాలలో చురుకైన పాత్రను పోషించి. పలురకాల రంగాల్లోకి విస్తరించి. ఆయా రంగాల్లో అనుబంధ యూనియన్లను ఏర్పాటు చేసుకుంది. ఈ క్రమంలో అనన్య త్యాగాలు, బలిదానాలను చేస్తూ క్రమంగా సంస్థను నిర్మాణపరంగా పటిష్టపరుచుకుంటు ఒక బలమైన కార్మిక సంఘం గా ముందు వరుసలో ఉందని అన్నారు కార్మికుల సమస్యల పరిష్కారానికి సమస్యల పోరాటాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు డ్రైవర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడి కార్మికుల పక్షాన ఐఎటీయూ నిరంతరం పనిచేస్తూ నిలబడుతుందని ఈ క్లాసులో ద్వారా వచ్చినటువంటి ఐఎఫ్టియుకార్మిక ఉద్యమ ప్రతినిధులు ఇంకా మరింత ఉత్తేజితలై కార్మికుల పక్షాన పోరాడాలని ఐఎఫ్టియు కోరుకుంటున్న సమసమాజం నిర్మాణం అవుతుందని ఆ లక్ష్యసాధనలో అందరూ కృషి చేయాలని చెప్పి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎం శ్రీనివాస్ ఎ వెంకన్న ఐఎఫ్టియు రాసి నాయకులు హెచ్ లింగయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్, శివారపు శ్రీధర్ బొమ్మగాని వెంకన్న, పిన్నోజు చంద్రమౌళి, బండి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేస్తే ప్రతి రైతు డాక్టరే



**హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న**

మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్ :- మండలం లోని కల్వల గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ఘంట దామోదర్ రెడ్డినీ కలసిన హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న దామోదర్ రెడ్డి 19 సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ 6 రకాల పసుపు,కందులు,పెసర్లు,పల్లీలు పండిస్తున్నారు.వారు పండించిన పంటలు రుచి చూస్తే నేను నా చిన్నప్పుడు తిన్న రుచి ఉందని దైద వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక 25 సంవత్సరాల క్రితం ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసినప్పుడు అనాడు ఏ ఒక్కరికి కూడ ఇప్పుడు ఉన్న రకరకాల వ్యాధులు వారికి (తెలియదు)రాలేదని చెప్పారు.ఇప్పుడు ఉన్న పరిస్థితులలో మళ్ళీ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తే ప్రతి రైతు డాక్టరే అని ఎందుకంటే దామోదర్ రెడ్డి పండించిన పంటలు ఒక్కసారి మీరు తెచ్చుకొని వాటిని వాడినట్లు అయితే మీకు ఎలాంటి వ్యాధులు రావని అన్నారు.మానవుని ప్రాణాలను ప్రవేటు హాస్పిటల్ నుంచి రక్షించు కోవాలి అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకునీ ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా అమలు చెయ్యాలని ప్రభుత్వాలను కోరారు. ప్రకృతి వ్యవసాయనికి నీరు తక్కువగా అవసరం ఉంటుంది అలాగే రైతులు ఎక్కువగా అంతర్గత పంటల సాగుకు కృషి చేస్తే ఏ రైతుకు నష్టం కలగదని తెలిపారు.ఒక ఎకరంలో 20 రకాల పంటలు పండియా వచ్చని వివరించారు. ప్రకృతి వ్యవసాయం సాగు పై ప్రతి గ్రామంలో నిరంతరం సదస్సులు పెట్టి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఉన్న వారితో శిక్షణ ఇప్పించాలని ప్రభుత్వాలను కోరారు.

# యూరియా సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

రైతులకు యూరియా సరఫరా లో అవకతవకలు రాకూడదు. అధికారులు యూరియా సెంటర్లలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి.రైతులు ఆ ధైర్య పడవద్దు అధికారులు అండగావుంటారు.





**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్ :**
–ప్రాథమిక వ్యవసాయ సంఘం దన్నసరి కేసముద్రం బ్రాంచ్ యందు, యూరియా పంపిణి కార్యక్రమం ను ఆకస్మికంగా తనికి చేసిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మండలానికి సరిపడా యూరియా వస్తుంది కాబట్టి,రైతులు ఎవరు అధైర్య పడొద్దు అని వారు కోరారు. యూరియా పంపిణి కోసం అన్ని శాఖల అధికారులతో సెంటర్ వారీగా టీమ్ లు ఏర్పాటు చేసి రైతులకు, ఎటువంటి ఇబ్బంది కల్గకుండాజాగ్రత్తలు తీసుకుంటున్నామని వారు తెలియజేసారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి– కేసముద్రం అధ్యక్షతన వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో యూరియా పంపిణి పై సమన్వయ సమావేశం ఎంపీడీఓ ఆఫీస్ యందు ఏర్పాటు చేసిన మండల ప్రత్యేక అధికారి మధుసూదన రాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,రైతు భరోసా పోర్టల్ లో ఉన్న రైతుల డాటా ఆధారంగా రెవిన్యూ గ్రామాల వారిగా సొసైటీ వారిగా యూరియా పంపిణీ చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరఫరా చేస్తున్నామని గత పది రోజులలో 15765 మంది రైతులకు గాను 8133 బస్తాలు యూరియా కేసముద్రం మండలం లో 2 ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారాపంపిణి చేయడం జరిగిందని వారు తెలియజేసారు. కేసముద్రం మండలానికిఈ వానాకాలం సీజన్ 2025–26కు గాను 65000 యూరియా బస్టాలకు గాను ఇప్పటి వరకు 49250 బస్తాలు పంపిణి చేశామని మిగతా బస్తాలు తెప్పించి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరఫరా చేస్తామని తెలియజేసారు.

# అప్పుల వినియోగమెంత?




## తెచ్చిన అప్పులను పూర్తిగా ఖర్చు పెట్టని సర్కారు.. మూలధన అంచనా వ్యయంలో తగ్గుదల పరిమితికి మించి అప్పు తెచ్చిన రాష్ట్రం: కాగ్

**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**
తెచ్చిన అప్పులను ఆస్తుల సృష్టికి వినియోగించకపోవడం ఏటా చర్చనీయంగా మారుతోంది. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా అప్పు తెచ్చిన మొత్తంతో మూలధన వ్యయం కింద ఆస్తులను సృష్టిస్తుంది. కానీ.. రాష్ట్రంలో 2019 నుంచి ఏనాడూ అప్పుల సొమ్మును ఆస్తుల సృష్టికి పూర్తిస్థాయిలో వినియోగించలేదని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) గుర్తించింది. రాబడులు, వ్యయాల మధ్య అంతరం ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుల బాట పట్టడం సాధారణమే..! ఈ అప్పులను ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, భవనాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించాలి. వీటి వల్ల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రభుత్వానికి కూడా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా కొంత మేర రాబడి సమకూరే అవకాశాలుంటాయి. అందుకే.. అప్పులను తప్పకుండా మౌలిక సదుపాయాల కల్పనకే వినియోగించాలంటూ కేంద్ర ప్రభుత్వం, భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) ఆయా రాష్ట్రాలను ఆదేశిస్తుంటాయి. తెలంగాణలో మాత్రం అప్పులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడాన్ని కాగ్ తప్పుబట్టింది. ఇదివరకు బీఆర్ఎస్ ప్రభుత్వం తాము అప్పులు చేసినా.. పెద్ద మొత్తంలో ఆస్తులను సృష్టించామని చెప్పేది. సాగునీటి ప్రాజెక్టులు, సచివాలయం, పోలీస్ కమాండ్ కంట్రోల్ వంటి భవనాలను నిర్మించామని ఆ పార్టీ నేతలు చెప్పేవారు. వాస్తవ వ్యయాలను చూస్తే మాత్రం.. తెచ్చిన అప్పులను పూర్తిస్థాయిలో మూలధన వ్యయం కింద ఖర్చు పెట్టినట్లు కనిపించడం లేదని కాగ్ ఆక్షేపించింది.ఆశించిన మేర రాని రాబడుల ౹రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసిన మేర రాబడులు సమకూరడం లేదని కాగ్ వెల్లడించింది. భారీ మొత్తంలో అంచనాలను రూపొందిస్తున్నప్పటికీ.. సంవత్సరాంతానికి ఆదాయాలు లక్ష్యం మేర రావడం లేదని తెలిపింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ రాబడులు 78% మేర సమకూరాయని వివరించింది. రెవెన్యూ రాబడుల అంచనా రూ.2,16,567 కోట్లుగా ఉంటే.. రూ.1,69,293 కోట్లు(78%) సమకూరాయి. రెవెన్యూ వ్యయం కింద రూ.2,11,685 కోట్లను ఖర్చు చేస్తామని ప్రభుత్వం అంచనా వేయగా.. ఆ సంవత్సరం రూ.1,68,514 కోట్ల(90%)ను మాత్రమే వ్యయం చేయగలిగింది. ఇది కేవలం ఆ ఒక్క సంవత్సరంలోనే కాదు.. అంతకుముందు కూడా అంచనాల కంటే తక్కువగా ప్రభుత్వం వ్యయం చేసిందని కాగ్ వెల్లడించింది. అప్పుల కిస్తీలు, వడ్డీ చెల్లింపులకే ప్రభుత్వం 15.90% మేర నిధులను వెచ్చించిందని కాగ్ తెలిపింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.49,977 కోట్ల ఆర్థిక లోటు ఏర్పడడం వల్ల.. దాన్ని పూడ్చుకోవడానికి రూ.40,957 కోట్ల అప్పు తీసుకున్నట్లు గుర్తుచేసింది. ఆగంతుక నిధి నుంచి రూ.కోటి, ప్రభుత్వ ఖాతా నుంచి రూ.8,984 కోట్లను సేకరించిందని వివరించింది. మొత్తం రెవెన్యూ రాబడులు రూ.1,69,293 కోట్లలో 41% నిధులను వేతనాలు, భత్యాలు, వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చుచేయాల్సి వచ్చిందని తెలిపింది. జీతభత్యాలకు రూ.27,981 కోట్లు, వడ్డీ చెల్లింపులకు రూ.24,347 కోట్లు, పెన్షన్లకు రూ.16,835 కోట్లు చెల్లించిందని వివరించింది. వడ్డీ చెల్లింపులు(రూ.24,347 కోట్లు–10.5%), అప్పుల కిస్తీల చెల్లింపులు(రూ.12,519 కోట్లు– 5.4%) మేర.. మొత్తం 15.9% ఉన్నాయని ఆక్షేపించింది.జీఎస్డీపీలో పరిమితికి మించి అప్పులు..2023–24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి(జీఎస్డీపీ) పరిమితికి మించి అప్పు చేసిందని కాగ్ ఆరోపించింది. ఎఫ్ఆర్బీఎం చట్టం నిబంధనల ప్రకారం.. 2023–24 ఆర్థిక సంవత్సరంలో జీఎస్డీపీలో రాష్ట్ర అప్పుల మొత్తం 33.10 శాతానికి మించకూడదు. కానీ.. ఆ సంవత్సరం అప్పుల మొత్తం జీఎస్డీపీలో 34.47శాతాని(రూ.5,17,659 కోట్ల అప్పు)కి చేరాయని కాగ్ తప్పుబట్టింది. జీఎస్డీపీలో ఆర్థిక లోటు(ఫిస్కల్ డెఫిసిట్) కూడా 3 శాతానికి మించకూడదు. కానీ.. రూ.49,977 కోట్ల లోటుతో 3.33 శాతానికి చేరడాన్ని కాగ్ ఆక్షేపించింది.రాష్ట్రంలోని పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థలకు 2023–24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.13,690 కోట్ల గ్రాంట్లను మంజూరు చేసిందని కాగ్ వెల్లడించింది. ప్రభుత్వ రంగ సంస్థలు, స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలు, ఎన్జీవోలు, ఇరత సంస్థలన్నింటికీ చెల్లించిన మొత్తం గ్రాంట్ల(రూ.76,773 కోట్లు)లో పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థలకు చెల్లించిందే 18 శాతమని వివరించింది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

## డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం



కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు.ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.




తగ్గిన బంగారం, వెండి ధరలు..

తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం 1 గ్రాము రూ. 8,224 కాగా 10 గ్రాముల ధర రూ. 82,249గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం ఒక గ్రాము రూ. 8,972 కాగా 10 గ్రాముల ధర రూ. 89,720గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

బంగారం ధర గడచిన నాలుగు రోజులుగా తగ్గుతూ వస్తోంది. మూడు రోజుల్లో ఏకంగా రూ. 3 వేలకుపైగా తగ్గింది మరింతగా పడిపోతుందన్న వార్తలు నిజమేనా.. గోల్డ్ ధర తులం రూ. 56 వేలకు . 56,000) వచ్చేస్తుంది.. మరో 40 శాతం ధరలు తగ్గుతాయా.. ఈ మధ్య కాలంలో బంగారం ధరలు రికార్డులు బ్రేక్ చేసుకుంటూ పోయింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బంగారు ఆభరణాల దిగుమతులపై సుంకాలు విధించడంతో పసిడి పరుగు ఆగింది. అది కాస్త ఇప్పుడు రివర్స్ అవుతోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధర 17 సార్లు ఆల్ టైమ్ రికార్డులను తాకింది. ఇక్కడి నుంచి బంగారం ధర రూ. లక్ష దిశగా దూసుకువెళుతున్న సమయంలో ఆగింది. ట్రంప్ వాణిజ్య యుద్ధం పేరిట టారిఫ్‌ను పెంచినప్పటి నుంచి కూడా వరుసగా బంగారం ధరలు పతనమవుతున్నాయి.

తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం 1 గ్రాము రూ. 8,224 కాగా 10 గ్రాముల ధర రూ. 82,249గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం ఒక గ్రాము రూ. 8,972 కాగా 10 గ్రాముల ధర రూ. 89,720గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..

కోల్‌కతా– రూ. 82,240, రూ.89,720
చెన్నై– రూ. 82,240, రూ.89,720
బెంగళూరు– రూ. 82,240, రూ.89,720
పుణె– రూ. 82,240, రూ.89,720
అహ్మదాబాద్– రూ. 82,290, రూ.89,770
భోపాల్– రూ. 82,290, రూ.89,770
కోయంబత్తూర్– రూ. 82,240, రూ.89,720
పట్నా– రూ. 82,290, రూ.89,770
సూరత్– రూ. 82,290, రూ.89,770
పుదుచ్చేరి– రూ. 82,240, రూ.89,720

వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..వెండి ప్రాచీన కాలం నుండి విలువైన లోహంగా ప్రసిద్ధిచెందింది. ఇది ఆభరణాలు, నాణేలు, వంటపాత్రలుగా ఉపయోగంలో ఉన్నాయి. ఈ మధ్య వివాహ వేడుకల్లో కూడా బంగారం తర్వాత వెండికే ప్రాధాన్యత ఇస్తున్నారు. అలాంటి వెండి కొనేముందు మార్కెట్ ధరలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకోవడం ముఖ్యం. ఇప్పుడు బంగారంతోపాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గాయి. దేశంలోని వివిధ నగరాల్లో వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. హైదరాబాద్‌లో కేజీ వెండి రూ. 1,02,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండికి రూ. 93,900గా ఉంది. ఆర్థిక రాజధాని ముంబైలో కిలో వెండి రూ.93,900 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడలో కేజీ ధర రూ.1,02,900గా ఉంది, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 1,02,900 వద్ద కొనసాగుతోంది.




## ద్రవ్యోల్బణం నుంచి ఊరట దక్కేనా..? ఆర్‌బీఐ గవర్నర్ ఏం చెప్పారంటే..?



ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను బుధవారం రిజర్వ్ బ్యాంక్ 4.2 శాతం నుంచి 4శాతానికి తగ్గించింది. మెరుగైన వ్యవసాయ ఉత్పత్తి, ముడి చమురు ధరల తగ్గుదలను దృష్టిలో పెట్టుకొని సెంట్రల్ బ్యాంక్ ఈ చర్యలు తీసుకున్నది. వినియోగదారుల ధరల సూచికఆధారిత ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 2025 జనవరి–ఫిబ్రవరి కాలంలో 1.6 శాతం పాయింట్లు తగ్గి.. 2024 డిసెంబర్‌లో 5.2 శాతం నుంచి 2025 ఫిబ్రవరిలో 3.6 శాతానికి తగ్గింది. ఫిబ్రవరిలో ఆహార ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్ట స్థాయి 3.8 శాతానికి తగ్గింది. 2025–25 ఆర్థిక సంవత్సరం మొదటి ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ.. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. ఆహార ద్రవ్యోల్బణం రేటు నిర్ణయాత్మకంగా సానుకూలంగానే ఉందని తెలిపారు. మెరుగైన వాతావరణం కారణంగా కూరగాయల ధరలు గణనీయంగా మెరుగుపడ్డాయని.. ద్రవ్యోల్బణం విషయంలో, ఆహార ద్రవ్యోల్బణంలో ఊహించిన దానికంటే వేగంగా తగ్గుదల ఉపశమనం ఇచ్చినప్పటికీ.. ప్రపంచ అనిశ్చిత నేపథ్యంలో జాగ్రత్తగా ఉన్నట్లు పేర్కొన్నారు. రబీ పంటలకు సంబంధించిన అనిశ్చిత గణనీయంగా తగ్గిందని, రెండవ ముందస్తు అంచనాలు గోధుమ ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉంటుందని, ప్రధాన పప్పుధాన్యాల ఉత్పత్తి సైతం గత సంవత్సరం కంటే ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కారణంగా ఆహార ద్రవ్యోల్బణం శాశ్వతంగా తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు గవర్నర్ చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని తగ్గడంలో ముడి చమురు ధరల తగ్గుముఖం పట్టడం సైతం కీలకమైందని ద్రవ్య విధాన కమిటీ (%వీూజ%) తన 2025–26 తీర్మానంలో పేర్కొంది. మరోవైపు, ప్రపంచ మార్కెట్లో అనిశ్చితులు కొనసాగుతాయని, ప్రతికూల వాతావరణ సంబంధిత సరఫరా అంతరాయాలు తిరిగి తలెత్తే అవకాశం ఉందని భావిస్తున్నారు. దాంతో ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంటుందని.. సాధారణ రుతుపవనాలు సమయంలో సాధారణ వర్షాపాతం ఉంటుందని ఆర్‌బీఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 4 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ద్రవ్యోల్బణం మొదటి త్రైమాసికంలో 3.6 శాతం, రెండవ త్రైమాసికంలో 3.9 శాతం, మూడవ త్రైమాసికంలో 3.8 శాతం, నాల్గవ త్రైమాసికంలో 4.4 శాతంగా ఉంటుంది. ప్రభుత్వం వచ్చే వారం రిటైల్ ద్రవ్యోల్బణ డేటాను విడుదల చేయనున్నది.

## ట్రంప్ టారిఫ్ వార్..! భారీ నష్టాల్లో మొదలైన భారత స్టాక్ మార్కెట్లు..!


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై 104శాతం సుంకాలను విధించనున్నట్లు ప్రకటించారు. అమెరికా సుంకాలపై చైనా వెనక్కి తగ్గకపోవడంతో తాజాగా కొత్త సుంకాలను ప్రకటించారు. ఈ క్రమంలో వాణిజ్య యుద్ధం భయాల నేపథ్యంలో మార్కెట్లు ఒక్కసారిగా నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రారంభంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో మొదలయ్యాయి. మొన్నటి రికార్డు స్థాయి నష్టాల నుంచి మంగళవారం కోలుకున్న మార్కెట్లకు చైనాపై విధించిన సుంకాలతో మార్కెట్ మరోసారి ఒడిదుడుకులను






## వేసవి సీజన్‌లో పుచ్చకాయలను విడిచిపెట్టకుండా తినాల్సిందే..

వేసవి కాలంలో అందరూ చల్లని పదార్థాలను తింటుంటారు. వేసవి తాపం నుంచి తట్టుకోవాలంటే కచ్చితంగా చలువ చేసే ఆహారాలను తినాలి. వేసవి వచ్చిందంటే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది పుచ్చకాయలు. ఈ సీజన్ లో మనకు ఈ పండ్లు ఎక్కడ చూసినా కనిపిస్తూనే ఉంటాయి. పుచ్చకాయలను చాలా మంది నేరుగా అలాగే తింటారు. కొందరు జ్యూస్, సలాడ్స్ వంటివి



తయారు చేసి తీసుకుంటారు. పుచ్చకాయలను మనం ఎలా తిన్నా సరే మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. వేసవి సీజన్‌లో కచ్చితంగా రోజూ పుచ్చకాయలను తినాలి. ఇవి మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. పుచ్చకాయలను తినడం వల్ల అనేక పోషకాలు కూడా లభిస్తాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో తిన్నా చాలు ఎంతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గుతారు..100 గ్రాముల పుచ్చకాయలను తింటే కేవలం 16 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు 2 గ్రాములు, కార్బొహైడ్రేట్లు 3.3 గ్రాములు, కొవ్వులు 0.2 గ్రాములు, పీచు 0.6 గ్రాములు, సోడియం 27.3 మిల్లీగ్రాములు, పొటాషియం 160 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ సైతం సమృద్ధిగా లభిస్తాయి. పుచ్చకాయలను తింటే చాలా స్వల్ప మోతాదులో క్యాలరీలు లభిస్తాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి చక్కని ఆహారం అని చెప్పవచ్చు. వీటిని తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఆకలి కూడా వేయదు. దీని వల్ల బరువు తగ్గుతారు. అధిక బరువు ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

గుండె, కిడ్నీల ఆరోగ్యానికి..పుచ్చకాయల్లో అధికంగా ఉండే పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్తం సాఫీగా ప్రసరణ అయ్యేలా చూస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారు పుచ్చకాయలను రోజూ తింటే ఎంతో మేలు పొందవచ్చు. అలాగే మూత్రాశయ సమస్యలు, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీ స్టోన్లు ఉన్నవారు ఈ కాయలను రోజూ తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. కిడ్నీలు క్లీన్ అవుతాయి. కిడ్నీల్లోని వ్యర్థాలు బయటకు పోతాయి. స్టోన్స్ కరిగిపోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. పుచ్చకాయల్లో ఉండే యాటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు నష్టం జరగకుండా నివారించవచ్చు. దీని వల్ల క్యాన్సర్, హార్ట్ ఎటాక్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

### వేసవి సీజన్‌లో పుచ్చకాయలను

## విడిచిపెట్టకుండా తినాల్సిందే..

వేసవి కాలంలో అందరూ చల్లని పదార్థాలను తింటుంటారు. వేసవి తాపం నుంచి తట్టుకోవాలంటే కచ్చితంగా చలువ చేసే ఆహారాలను తినాలి. వేసవి వచ్చిందంటే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది పుచ్చకాయలు. ఈ సీజన్ లో మనకు ఈ పండ్లు ఎక్కడ చూసినా కనిపిస్తూనే ఉంటాయి. పుచ్చకాయలను చాలా మంది నేరుగా అలాగే తింటారు. కొందరు జ్యూస్, సలాడ్స్ వంటివి తయారు చేసి తీసుకుంటారు. పుచ్చకాయలను మనం ఎలా తిన్నా సరే మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. వేసవి సీజన్‌లో కచ్చితంగా రోజూ పుచ్చకాయలను తినాలి. ఇవి మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. పుచ్చకాయలను తినడం వల్ల అనేక పోషకాలు కూడా లభిస్తాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో తిన్నా చాలు ఎంతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



బరువు తగ్గుతారు..100 గ్రాముల పుచ్చకాయలను తింటే కేవలం 16 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు 2 గ్రాములు, కార్బొహైడ్రేట్లు 3.3 గ్రాములు, కొవ్వులు 0.2 గ్రాములు, పీచు 0.6 గ్రాములు, సోడియం 27.3 మిల్లీగ్రాములు, పొటాషియం 160 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ సైతం సమృద్ధిగా లభిస్తాయి. పుచ్చకాయలను తింటే చాలా స్వల్ప మోతాదులో క్యాలరీలు లభిస్తాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి చక్కని ఆహారం అని చెప్పవచ్చు. వీటిని తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఆకలి కూడా వేయదు. దీని వల్ల బరువు తగ్గుతారు. అధిక బరువు ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

గుండె, కిడ్నీల ఆరోగ్యానికి..పుచ్చకాయల్లో అధికంగా ఉండే పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్తం సాఫీగా ప్రసరణ అయ్యేలా చూస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారు పుచ్చకాయలను రోజూ తింటే ఎంతో మేలు పొందవచ్చు. అలాగే మూత్రాశయ సమస్యలు, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీ స్టోన్లు ఉన్నవారు ఈ కాయలను రోజూ తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. కిడ్నీలు క్లీన్ అవుతాయి. కిడ్నీల్లోని వ్యర్థాలు బయటకు పోతాయి. స్టోన్స్ కరిగిపోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. పుచ్చకాయల్లో ఉండే యాటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు నష్టం జరగకుండా నివారించవచ్చు. దీని వల్ల క్యాన్సర్, హార్ట్ ఎటాక్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

వేసవి తాపం నుంచి ఉపశమనం..వేసవిలో మన శరీరం సహజంగానే వేడిగా అవుతుంది. శరీరంలో వేడి పెరిగిపోతుంది. డీహైడ్రేషన్ బారిన పడతారు. శరీరంలోని ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. కనుక ఈ సీజన్‌లో తప్పకుండా పుచ్చకాయను రోజూ తినాలి. ఇది శరీరంలోని వేడిని బయటకు పంపుతుంది. శరీరం చల్లగా ఉండేట్లు చూస్తుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ దెబ్బ తగలకుండా సురక్షితంగా ఉండవచ్చు. వేసవిలో బయట తిరిగే వారి చర్మం కమిలిపోయినట్లు ఎర్రగా లేదా నల్లగా మారుతుంది. అలాంటి వారు రోజూ పుచ్చకాయలను తినాలి. దీంతో చర్మం సంరక్షించబడుతుంది. చర్మం రంగు మారకుండా ఉంటుంది. ఇలా పుచ్చకాయలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కాబట్టి వేసవి సీజన్‌లో మరిచిపోకుండా ఈ పండ్లను తినండి.

## ఈ పండ్లతో చెక్!



నెలసరి సమయంలో మహిళల ఇబ్బందుల గురించి చెప్పాల్సిన పనిలేదు. నొప్పి, తిమ్మిరి వేధిస్తుంటాయి. కొందరిలో ఫుడ్ క్రేవింగ్స్ కూడా కనిపిస్తుంటాయి. కానీ, 'అది తినొద్దు.. ఇది తినొద్దు!' అనే అపోహలు కూడా ఉంటాయి. అయితే, ఇలాంటి సమయంలో కొన్ని రకాల పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇవి నొప్పి, తిమ్మిరిని తగ్గించడంతోపాటు ఫుడ్ క్రేవింగ్స్‌నూ కంట్రోల్ చేస్తాయని చెబుతున్నారు.

యాపిల్ : ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు.. పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పిని తగ్గిస్తాయి. ఫైబర్ పుష్కలంగా లభించడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

బొప్పాయి : ఇందులో విటమిన్ ఎ, పపైన్ అనే ఎంజైమ్స్ ఉంటాయి. ఇవి పీరియడ్స్ సమయంలో వచ్చే హార్మోనల్ సమస్యలను దూరం చేస్తాయి. అయితే, రోజుకు 150 గ్రాముల కన్నా తక్కువగా తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

అరటిపండ్లు : కొందరిలో పీరియడ్స్ సమయంలో తిమ్మిర్లు వేధిస్తుంటాయి. వాటిని తగ్గించడంలో అరటిపండ్లలోని 'బోరాన్' సమర్థంగా పనిచేస్తుంది. అంతేకాదు.. అరటిలోని పొటాషియం, విటమిన్ బి6 కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. మూడ్ స్వింగ్స్‌ను కంట్రోల్ చేస్తాయి.

పుచ్చకాయ: పీరియడ్ క్రాంప్స్‌ను కంట్రోల్ చేయడంలో పుచ్చకాయ ముందుంటుంది. దీనిలోని మెగ్నీషియం.. కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో సాయపడుతుంది.

పైనాపిల్: ఇందులో లభించే ఎంజైమ్స్.. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. దీనివల్ల కండరాలకు తగినంత విశ్రాంతి లభిస్తుంది. నొప్పి నుంచి ఉపశమనం దొరుకుతుంది.

నారింజ: నారింజ పండ్లలో విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా లభిస్తాయి. ఇవి గర్భాశయ కండరాలకు విశ్రాంతిని అందిస్తాయి.

# రిజర్వేషన్ల జోలికి వస్తే లంబాడీల సత్తా చూపిస్తాం

**లంబాడి ఐక్యవేదిక కామారెడ్డి జిల్లా యూ త్ ఇంచార్జి : అనిల్ నాయక్**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్14/ అక్షరంన్యూస్: బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొంతమంది ఆదివాసీనాయకులుసుప్రీంకోర్టులో పిటిషన్ వేయ డం సరికాదని కామారెడ్డి జిల్లా లంబాడీ ఐ క్యవేదిక యూత్ ఇన్చార్జి అనిల్ నాయక్ అన్నారు ఆదివారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసి నాయకులు స్వలా భం కోసం గిరిజనుల మధ్య తగాదాలు పె ట్టొద్దని సూచించారు బంజారా నాయకుల మీద చేస్తున్నదుష్ప్రచారాన్ని మానుకోవాల న్నారు రిజర్వేషన్ల జోలికివస్తే లంబాడీల సత్తాచూపిస్తామని ఈసందర్భంగా ఆయన హె చ్చరించారు బంజారాలు ఐక్యంగాఉండి హ క్కులకోసం పోరాడాలని పిలుపు నిచ్చారు

## నేటి తహసిల్ కార్యాలయ ముట్టడి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి: కంతి పద్మారావు**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్14/ అక్షరంన్యూస్:ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అ ధ్యక్షుడుమందకృష్ణమాదిగ పిలుపుమేరకు నేడుతలపెట్టినతహసిల్ కార్యాలయముట్ట డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మా రావు పిలుపునిచ్చారు ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికలకు ముందు పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని అ మలుచేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇంతవరకు పింఛన్లు పెంచలే దని మండిపడ్డారు పింఛన్ల పెంపుకై ప్రతి గ్రామం నుండి వృద్ధులు వితంతువులు ది వ్యాంగులు భారీ సంఖ్యలో తరలివచ్చి త హసిల్ కార్యాలయ ముట్టడికార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు మానయ్య మాదిగ సాయిలు పోచయ్య అ శోక్ శివానంద్ మాదిగ పోచవ్వ తదితరు లు పాల్గొన్నారు


## కొత్తగూడెం ఏరియా లో పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, అంతర విభాగపు పోటీలు ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న గుర్తింపు సంఘం బ్రాంచ్ సహాయ కార్యదర్శి జె గట్టయ్య**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/14 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :
కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ డివై పీఎం హరీష్ సమక్షం లో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ప్రకాశం స్టేడియం లో పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, అంతర విభాగపు పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిధి గా పాల్గొని క్రీడలను ప్రారంబించారు, ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అందరూ క్రీడా స్పూర్తి తో ఎవరికి దెబ్బలు తగలకుండా ఆడాలని సూచించారు,అదేవిధంగా కొత్తగూడెం ఏరియా ప్రతిభను చాటిచెప్పడానికి, క్రీడాకారులు రీజనల్,కంపెనీ,మరియు కోల్ ఇండియా స్థాయి పోటీల్లో పాల్గొని ఎక్కువ బహుమతులు గేలుచుకోవలి అని ఆకాంక్షించారు,%వ% సందర్భంగా క్రీడాకారులు అందరికీ ఎఐటియుసి తరుపున శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమం ఎఐటియుసి నాయకులు సందబోయిన శ్రీనివాస్,రామకృష్ణ,ఏరియా స్టోర్స్ కోఆర్డినేటర్ బీముడు,జనరల్ కెప్టెన్ బన్ను,తాతిదారులు పాల్గొన్నారు,

## చిరంజీవి గ్రిషిక ను ఆశీర్వదించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/14 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :
పాల్వంచ పెద్దమ్మ గుడి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన ప్రముఖ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మనవరాలు చిరంజీవి గ్రిషిక అన్నప్రాసన వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ ఓబిసి అధ్యక్షులు.జయప్రకాష్, ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల. వెంకట్ యాదవ్,యువజన కాంగ్రెస్ నాయకులు తేజావత్.శ్రీనివాస్, సాయి,సోషల్ మీడియా సాయిచందు పలువురు ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంట్రాక్టర్లు,ఆత్మీయులు పాల్గొన్నారు.

# యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు కొన్నేరు సత్యనారాయణ (చిన్ని)**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /14 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:
కొత్తగూడెం క్రీడలు యువకులు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొన్నేరు సత్యనారాయణ(చిన్ని) అన్నారు. పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ నందు పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షమీఉద్దిన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా బెంచ్ ప్రెస్ ఎంకరేజ్ మెంట్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భాగం చిన్ని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్కు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా,ఆరోగ్యంగా ఉంటారన్నారు. మనం ఏదైతే లక్ష్యం నిర్దేశించుకుంటామె దాని పలితం కోసం మనమే కష్టపడాలని ప్రతీ కష్టానికి పలితం తప్పకుండా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యం పెట్టుకొని ఆలక్ష్యం కోసం 365 రోజుకు నిరంతరం సాధన చేయాలని సాధన చేస్తే సాధ్యం కానిదంటూ ఏది ఉండదన్నారు. ఈకార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగెందర్ రెడ్డి,యామిని మల్టీస్పాలిటీ డాక్టర్లు యామిని కుమారి,నరసింహ సంజీవ్ కుమార్,ఉమ్మళ్ళ మల్లేష్ యాదవ్,కావేటి రమేష్,హైమదు,మలోత్ రాజా,వై. శివాసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

# మహేష్ ను పరామర్శించిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /14 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :
లక్ష్మీదేవి పల్లి మండలం ,రేగళ్ళ గ్రామానికి చెందిన యువజన నాయకులు మహేష్ ప్రమాదానికి గురై గాయత్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి ఆరా తీశారు.

## ఎమ్మెల్యే పరామర్శ



ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 15(అక్షరం న్యూస్)
ఓదెల మండల ఈనాడు రిపోర్టర్ రమేష్ గ మాతృమూర్తి అయిన దాసరి రాధమ్మ సంవత్సరికం సందర్భంగా హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియదు పరిచారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన లారీ: త్రుటిలో తప్పిన ప్రమాదం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 14/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రం లోని డిగ్రీ కళాశాల సమీపంలో ఎల్లారెడ్డి కా మారెడ్డి ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి వద్ద ఆదివారం లారీ అద్భుతప్పి బురదలో కూ రుకుపోయింది డ్రైవర్ సురక్షితంగా బయ టపడ్డాడని లారీ కాలువలో పడితే ప్రాణ న ష్టం జరిగేదని స్థానికులు తెలిపారు ఇటీవ ల కురిసిన భారీ వర్షానికి చెరువుకట్టలు తె గిపోవడంతోఒక్కసారిగావచ్చిన వరదకుబ్రి డ్జి తెగిపోయి రాకపోకలు నిలిచిపోయాయి సంబంధిత అధికారులు తాత్కాలిక మర మ్మతులు చేపట్టి రాకపోకలను కొనసాగిం చారు ఇరుపక్కల చదును చేసి నాణ్యత తో కూడిన శాశ్వత బ్రిడ్జి పనులను త్వరగా చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు వాహనదారులు కోరుకుంటున్నారు

## శానగొండలో సరోజన కుటుంబానికి గౌడ సంఘం చేయూత

ఓదెల. /పెద్దపల్లి సెప్టెంబర్ 14(అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని శానగొండ గ్రామానికి చెందిన పెరుమాండ్ల సరోజన ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయగా, వారి కుటుంబానికి గౌడ సంఘం తరఫున రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు మార్క శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సంఘం ఎల్లప్పుడూ అవసర సమయంలో సభ్యులకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రంగు రంజిత్ గౌడ్, కార్యదర్శి వేపురి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు పులి కొమురయ్య గౌడ్,పుదరి స్వామి గౌడ్,పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి

- సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మహోన్నతమైన ప్రజా పోరాటం
- విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/14 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:
తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి అని, ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వతంత్ర భారత దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణా సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని 17వ వార్డు న్యూ గొల్లగూడెంలో జరిగిన సద్ధస్సుకు అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జమీందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన ఉద్యమమే తెలంగాణ సాయుధ




పోరాటమని ఇలాంటి మహత్తర పోరాటాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్ హైజాక్ చేసేప్రయత్నాలు చేస్తోందని, ఈ పోరాటంలో బీజేపీడి, ఆర్ఎస్ఎస్, భజరంగ్ వంట సంస్థల పాత్ర శూన్యమని అన్నారు. ప్రజా, కార్మిక హక్కులకోసం, సామాజిక న్యాయం కోసం నేడు జరుగుతున్న పోరాటాలకు తెలంగాణ సాయుధ పోరాటం మార్గదర్శకమని, నాటి సాయుధ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్ తరాలకు చైతన్యం కలిగించటం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల బాధ్యతని అన్నారు. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన సాయుధ పోరాటాన్ని విలీన దినోత్సవంగా ఎందుకు జరపలేకపోతున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పోరాట చరిత్రని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, అమరవీరుల స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, సాయుధ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని అయన డిమాండ్ చేశారు. సదస్సులో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, మాజీ కౌన్సిలర్ కళ్యాణి, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, పురుషోత్తం, దుర్గ, అమన్, పుష్పలత, అస్మత్, ముక్తార్, మల్లయ్య, పి రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఒప్పుకున్న సమస్యల పై సర్క్యులర్ లు జారీ చేయనందున స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించాం

- యాజమాన్యాన్ని, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న సర్కార్ సంఘం.
- కార్మికుల అండతో పోరాటాలు చేసి ఎన్నో హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసి ది.
- కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ సమావేశాల్లో ఎఐటియుసి పాల్గొనదు.
- సమస్యల పరిష్కారం లో యాజమాన్యం మొండికేస్తే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె కు పిలుపు నిస్తాం.
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐటీయూసీ నాయకత్వం స్పష్టీకరణ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/14 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :

సింగరేణి లో యాజమాన్యం నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో గుర్తింపు సంఘం ఏఐటియుసి తో ఒప్పుకున్న కార్మికుల సమస్యలపై ఇంత వరకు వాటి అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేయలేదని, వాటిని పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పాల్గొనబోమని శుక్రవారం ది.12.09.2025 న హైదరాబాద్ లో యాజమాన్యం ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మరియు సెంట్రల్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ జి. వీరస్వామి పేర్కొన్నారు. నేడు శేషగిరి భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం కు లేఖలు రాయడం జరిగిందని, వాటి పై ఇప్పటి వరకు రెండు సార్లు డైరెక్టర్ పా స్థాయి, ఒక సారి సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయని అందులో కొన్ని సమస్యల్ని అంగీకరించిన యాజమాన్యం ఇంత వరకు సర్క్యులర్ లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై పనిగట్టుకొని అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా సర్కారు సంఘం ఐఎన్టీయుసి సమస్యలు పరిష్కారం కాకుండా యాజమాన్యాన్ని, అధికారుల ను బెదిరిస్తూ అడ్డుకుంటూ ఏఐటియుసి ని బద్నాం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా యాజమాన్యం పై ఐఎన్టీయుసి నాయకులు ఒత్తిడి చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన విమర్శించారు. ముఖ్యంగా సింగరేణి లో కొత్త గనులు రావడం కోసం, స్వంత ఇంటి పథకం అమలు కోసం, మారుపేర్ల విజిలెన్స్ కేసులతో పాటు తదతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి పై కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల కు తప్పుడు సంకేతాలు ఇచ్చి ఆందోళన కు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణి లో ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా కార్మికుల అండతో పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులు సాధించే దమ్ము, ధైర్యం ఒక్క ఏఐటియుసి కి ఉందని ఆయన పేర్కొన్నారు. వెంటనే మొత్తం లాభాల్ని ప్రకటించి వాటిపై కార్మికులకు 35% లాభాల వాటా చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని ఏఐటియుసి సమ్మె కు పిలుపునిస్తుందని వారు అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు బ్రాంచ్ సెక్రటరీ ఎస్వీ రమణమూర్తి, కొత్తగూడెం బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ గట్టయ్య, కార్పొరేట్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సామల రాము, వైస్ ప్రెసిడెంట్ కే డబ్ల్యూ క్రిస్టఫర్, ఆఫీస్ బేరర్స్ నాగయ్య, ఎస్.కె హ్యూమయుమ్, సందేబోయిన శీను, బండారి మల్లయ్య పిట్ సెక్రటరీస్ అనంతలక్ష్మి జె రమేష్ రామ్ శంకర్ నరేష్ రాజేశ్వరరావు వేమన చారి సత్యనారాయణ బ్రహ్మచారి నరసింహ శ్యామ్ కుమార్ పల్నాటి ప్రశాంత్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తేజ సజ్జా.. మిరాయ్ సినిమా రివ్యూ



'హను-మ్యాన్' తో భారీ విజయాన్ని అందుకున్న తర్వాత తేజ సజ్జాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దాంతో అతని తదుపరి చిత్రం 'మిరాయి' (%వీఱతీaఱ%) పై సహజంగానే ఆసక్తి నెలకొంది. ఊహించని విధంగా పలుమార్లు వాయిదా పడిన తేజ సజ్జా) పాన్ ఇండియా మూవీ 'మిరాయ్' ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ సోషియో ఫాంటసీ మూవీ ఎలా ఉందో చూద్దాం

ఈ కథ అశోకుడి కళింగ యుద్ధానంతరం మొదలవుతుంది. ఆ యుద్ధంలో తాను పొందింది విజయమో పరాజయమో తేల్చుకోలేక అశోకుడు వేదనా భరితుడవుతాడు. ఆ సమయంలో తన జ్ఞానాన్ని, దివ్యశక్తులను తొమ్మిది గ్రంథాలలో నిక్షిప్తం చేసి వాటిని కాపాడాల్సిందిగా ఎనిమిదిమంది యోధులకు అందిస్తాడు. తొమ్మిదో గ్రంధాన్ని మాత్రం ఓ ఆశ్రమానికి అందచేస్తాడు. ఆ గ్రంధాలను హస్తగతం చేసుకుని ప్రపంచాన్ని దాసోహం చేసుకోవాలని ఆ తర్వాత ఎందరో రాజులు ప్రయత్నించి విఫలమౌతారు. ఇక ప్రస్తుతానికి వస్తే ఆ విశేష గ్రంధాలలో ఎనిమిది పుస్తకాలను బ్లాక్ స్వార్డ్ అనే మహావీర్ లామా (మంచు మనోజ్) తన తాంత్రిక శక్తులతో స్వాధీనం చేసుకుంటాడు. తొమ్మిదవ పుస్తకాన్ని కైవసం చేసుకునే ప్రయత్నంలో విఫలమౌతాడు. ఆ పుస్తకాన్ని అంబిక (శ్రియా) పరిరక్షిస్తూ ఉంటుంది. తన బిడ్డ వేద ప్రజాపతి (తేజ సజ్జా) ద్వారా మహావీర్ లామాను అడ్డుకోవచ్చని గ్రహించిన ఆమె, పుట్టిన పసిగుడ్డును కాశీలో భగవంతుని చెంతకు చేర్చుతుంది. దాంతో ఒంటరిగా పెరిగి పెద్దవాడైన వేద ప్రజాపతి తల్లి సూచనలతో ఎలా మహావీర్ లామాను ఎదుర్కొన్నాడు? అతనికి మార్గనిర్దేశనం చేసిన విభ (రితికా నాయక్) తో అతని పరిచయం ఎటువైపు దారితీసింది? ఈ మొత్తం వ్యవహారంలో 'మిరాయ్' పాత్ర ఏమిటీ? వేద కు భగవాన్ శ్రీరాముని ఆశీస్సులు ఎలా లభించాయి? దాని ఫలితం ఏమిటనేది మిగతా కథ.

త్రేతాయుగం నాటి రాముడి ఆయుధం 'మిరాయ్'. దాన్ని పొం దగలిగితే విజయం తథ్యం! మిరాయ్ ను అందుకోవడానికి వేద ఎలాంటి సాహసాలు చేశాడు? తన మీద తనకే నమ్మకం లేని అతను... ప్రజల కోసం, బ్లాక్ స్వార్డ్ తాంత్రిక శక్తుల నుండి వారిని కాపాడటం కోసం ప్రాణాలకు తెగించి ఎలా పోరాటం చేశాడనేది ఆసక్తికరంగా తెరకెక్కించాడు కార్తీక్ ఘట్టమనేని. హిమాలయాలలో జన్మించి, కాశీ, కోల్ కతా లో పెరిగి... హైదరాబాద్ లో జీవితాన్ని సాగించే వేద ను వెతుక్కుంటూ విభ (రితికా నాయక్) రావడం, అతని మనసును లక్ష్యం దిశగా మరల్చడం కూడా ఇంట్రస్టింగ్ గానే ఉంది. మిరాయ్ కోసం సాగించే అన్వేషణతో ప్రథమార్థం సాగితే, బ్లాక్ స్వార్డ్ కు చరమగీతం పాడటంతో ద్వితీయార్థం ముగిసింది. 'హను-మ్యాన్' మూవీలో హనుమంతుడి సాయంతో ఓ సాధారణ యువకుడు విలన్ పని పట్టినట్టుగానే ఇందులోనూ క్లయిమాక్స్ లో శ్రీరాముని సాయం అతనికి లభించిందన్నట్టుగా చూపించారు. నేపథ్య గీతం, సంగీతంతో క్లయిమాక్స్ ను మరో స్థాయికి తీసుకెళ్ళే ప్రయత్నం సంగీత దర్శకుడు గౌరహరి చేశాడు. సినిమా ఆసాంతం చందమామ కథను వెండితెరపై చూస్తున్నట్టు అనిపిస్తుంది. జటాయువు సోదరుడు సంపాతితో చేసే పోరాటం, రాముడు ధ్యానం చేసిన స్థలంలో జరిగే ఫైటింగ్, క్లైమాక్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉంటాయి. ఇక ప్రతినాయకుడు మంచు మనోజ్ పాత్ర నేపథ్యం, అతను అలా తయారు కావడానికి చూపించే కారణాలు ఇంకా బాగా చూపించి ఉంటే బాగుండేది. కథను.. వి.ఎఫ్.ఎక్స్, సినిమాటోగ్రఫీ, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ఎలివేట్ చేసే ప్రయత్నం సక్సెస్ అయిందనే చెప్పాలి.

## దసరాకు విజయవాడ ఉత్సవ్

### సందడి చేయనున్న స్టార్ హీరోలు

ప్రతీ యేటా దసరా సీజన్‌లో సినిమాల జాతర ఉంటుందని తెలిసిందే. మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులకు పసందైన వినోదాన్ని అందించేందుకు స్టార్ యాక్టర్లు థియేటర్లలో సందడి చేస్తుంటారు. అయితే ఈ సారి మాత్రం దసరా వస్తారనుకున్న హీరోలు మాత్రం థియేటర్లలోకి రావడం లేదు. కానీ అభిమానులను ఏ మాత్రం నిరాశపర్చకుండా విజయ దశమిని ప్రత్యేకంగా జరుపుకునేలా ప్లాన్ చేశారు. దసరా ఫెస్టివల్‌కు ఏకంగా ముగ్గురు స్టార్ హీరోలు ఈవెంట్స్‌తో సందడి చేయనున్నారు. కనగదుర్గ అమ్మవారు కొలువుదీరిన విజయవాడలో వీరు కలవబోతున్నారు.. చిరంజీవి, పవన్ కల్యాణ్, బాలకృష్ణలు దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే విజయవాడ ఉత్సవ్‌లో సందడి చేయనున్నారు. తాజా కథనాల ప్రకారం చిరంజీవి నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు, బాలకృష్ణ నటిస్తోన్న అఖండ 2 ఆడియో ఆల్బమ్ లాంచ్ ఈవెంట్స్‌తోపాటు- పవన్



కల్యాణ్ నటిస్తోన్న ఓజీ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ విజయవాడ ఉత్సవ్‌లో హైలెట్‌గా నిలువనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ ఈవెంట్స్‌లో తెలుసు కదా టీం మెంబర్స్ అయిన సిద్దు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి సందడి చేయనున్నట్టు- ఇన్‌సైడ్ టాక్.విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా గొల్లపూడి, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల మ్యూజిక్ కాలేజీల్లో ఈవెంట్స్ ప్లాన్ చేయగా.. మ్యూజికల్ నైట్స్‌లో టాలీవుడ్ టాప్ మ్యూజిక్ కంపోజర్లు, సింగర్లు శంకర్ మహదేవన్, ఆర్పీ పట్నాయక్, సునీత, గీతామాధురి, రాహుల్ సిప్లిగంజ్ సందడి చేయనున్నారని సమాచారం.

## బాలు మరణం ఆయన్ను కుంగదీసింది..



సంగీతం దర్శకుడు మాస్ట్రో ఇళయరాజా గాన గంధర్వుడు ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం ( మధ్య స్నేహబంధం గురించి గుర్తుచేసుకున్నారు రజినీకాంత్ ఎస్పీబీ మరణం ఇళయరాజాను ఎంతగానో కలచివేసిందని ఆయన అన్నారు. తన సోదరుడు, భార్య, కుమార్తె చనిపోయినా కంటతడి పెట్టుకోకుండా ధైర్యంగా ఉన్న ఆయన బాలు మరణాన్ని తట్టుకోలేకపోయారని, భావోద్వేగంతో కన్నీరుమున్నీర య్యారని అన్నారు. ఇళయరాజా సంగీత ప్రస్థానానికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తమిళనాడు ప్రభుత్వం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న రజనీకాంత్ మాట్లాడారు. ఈ వీడియోలు నెట్టింట వైరల్‌గా మారింది. తాను హీరోగా నటించిన 'జానీ' సినిమా సమయంలో ఇద్దరి మధ్య జరిగిన సరదా సంభాషణలను గుర్తు చేసుకున్నారు. తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ ్ణఇళయరాజాకు ఇసైజ్ఞాని అనే బిరుదును కరుణానిధి 1988లో యాదృచ్ఛికంగా అందించారు. ఇళయరాజా లేకుండా జోల పాటలు, యువతకు ప్రేమ గీతాలు లేవన్నారు.తానెప్పుడూ ఇళయరాజాకు పీఆర్‌వోనే అని కమల్ హాసన్ అన్నారు.

## ధనుష్ ఇడ్లీ కొట్టు.. రిలీజ్ ఎప్పుడంటే




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కుబేరతో ఈ ఏడాది మంచి విజయాన్ని అందుకున్నాడు. ఈ సినిమా తరువాత వరుస చిత్రాలతో బిజీగా మారాడు. ప్రస్తుతం ధనుష్ నటిస్తున్న చిత్రాల్లో ఇడ్లీ కొట్టు ఒకటి. ధనుష్ హీరోగా నటిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్ బ్యానర్స్ పై ఆకాష్ బాస్కరన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ధనుష్ సరసన నిత్యా మీనన్ నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అన్నీ బావుండి ఉంటే ఈపాటికి ఎప్పుడో ఇడ్లీ కొట్టు రిలీజ్ అయ్యేది. కానీ, కొన్ని కారణాల వలన ఈ సినిమా ఆలస్యంగా రిలీజ్ అవుతుంది. ఇక తాజాగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం తెలుగు, తమిళ్ లో ఒకేసారి అక్టోబర్ 1న రిలీజ్ కానుందని తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేశారు. అంతేకాకుండా చాలామంది ఈ సినిమా తెలుగు రైట్స్ కోసం పోటీ పడ్డారు. ఫైనల్ గా ధనుష్ కెరీర్ లోనే హైయెస్ట్ ధరకు శ్రీ వేదక్షర మూవీస్ తెలుగు రైట్స్ ని దక్కించుకుంది. శ్రీ వేదక్షర మూవీస్ బ్యానర్ ద్వారా నిర్మాత రామారావు చింతపల్లి తెలుగులో ఈ చిత్రాన్ని గ్రాండ్ గా విడుదల చేయనున్నారు.ఈ సందర్భంగా ర్మాత రామారావు చింతపల్లి మాట్లాడుతూ.. ' ఈ సినిమా తెలుగు రైట్స్ మాకు ఇచ్చినందుకు ధనుష్ గారికి, టీం కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అక్టోబర్ 1 న ఇడ్లీ కొట్టు రిలీజ్ కు సిద్ధమవుతుంది' అని తెలిపారు. మొదటినుంచి కూడా ఈ సినిమాపై అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు. అందులోనూ ఇప్పటివరకు ధనుష్ దర్శకత్వంలో వచ్చిన సినిమాలు మంచి పాజిటివ్ టాక్ నే తెచ్చుకున్నాయి. దీంతో ఈ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంటుంది అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరి ధనుష్ ఇడ్లీ కొట్టు ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

## మిలియన్ డాలర్ పిక్చర్ అంటే ఇదే

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎదురుచూస్తున్న సినిమా OG. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను డీవీవీ దానయ్య ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించాడు. ఇక ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక మోహన్ నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ విలన్ గా కనిపించనున్నాడు. ఇక శ్రీయా రెడ్డి, అర్జున్ దాస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు సినిమాపై హైప్ ను మరింతగా పెంచేశాయి.సినిమా మొదలైనప్పటి నుంచి %బా+% కి ఉన్న హైప్ అంతా ఇంతా కాదు. ఇక ఈ సినిమా సెప్టెంబర్ 25 న రిలీజ్ కు సిద్ధమవుతుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మేకర్స్.. నిత్యం సోషల్ మీడియాలో ఏదో ఒక అప్డేట్ ఇస్తూ అంచనాలను పెంచేస్తూ వస్తున్నారు. రేపు ఈ సినిమా నుంచి మరో లిరికల్ వీడియోను రిలీజ్ చేయడానికి మేకర్స్ ముహూర్తం ఖరారు చేశారు.

ఇక తాజాగా %బా+% కి ఫిల్లర్స్ అయిన పవన్ కళ్యాణ్, సుజీత్, థమన్ సింగిల్ ఫ్రేమ్ లో కనిపించి కనువిందు చేశారు. ఈ ఫోటోను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. మిలియన్ డాలర్స్ పిక్ అని క్యాప్షన్ కూడా పెట్టుకొచ్చారు. బ్లాక్ అండ్ బ్లాక్ డ్రెస్ లలో ముగ్గురు నెక్స్ట్ లెవెల్ ఫోజ్ ఇస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. నిజంగానే ఇది మిలియన్ డాలర్స్ పిక్ అని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు. మరి ఈ ముగ్గురు %బా+% తో ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలంటే కొన్నిరోజులు ఎదురుచూడాల్సిందే.

# ప్రతిరోజూ 7వేల అడుగులు నడిస్తే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?

**అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి..!**

నడక ఆరోగ్యానికి చాలా మంచిదనే విషయం అందరికీ తెలుసు. నడకతో అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడడం, బరువు తగ్గడం, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. తాజాగా ఓ అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ 7వేల అడుగులు వేయడం వల్ల క్యాన్సర్, డయాబెటిస్, డిప్రెషన్, డిమెన్షియా తదితర తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చని వెల్లడైంది. ఈ అధ్యయనం ప్రచురితమైంది. ప్రపంచవ్యాప్తంగా 1,60,000 మందికిపైగా చేసిన 57 పరిశోధనలను విశ్లేషించిన అనంతరం ఈ అధ్యయనం ఫలితాలను ప్రచురించారు.



**ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..**

ఈ అధ్యయనం ప్రకారం రోజుకు కనీసం 7వేల అడుగులు నడిస్తే గుండెజబ్బులు తగ్గే అవకాశం 25 శాతం ఉంటుంది. క్యాన్సర్ ప్రమాదం 6శాతం, టైప్-2 డయాబెటిస్ 14శాతం తగ్గుతుందని పేర్కొంది. డిమెన్షియా ప్రమాదం 38 శాతం, డిప్రెషన్ 22శాతం, కాలుజారిపడే ఘటనలు 28శాతం తగ్గుతుందని.. అంతేకాకుండా మరణం సంభవించే అవకాశాన్ని దాదాపు 50శాతం వరకు తగ్గించవచ్చని అధ్యయనం తెలిపింది. అయితే, ప్రస్తుతం రోజుకు 10వేల అడుగులు సాధారణంగా లక్ష్యమని.. అయితే, తక్కువ శారీకశ్రమ చేసే వారికి ఇది సాధ్యం కాకపోవచ్చు. అయితే, 7వేల అడుగులు మాత్రం ప్రతి ఒక్కరికీ నడవగలరని పరిశోధకులు పేర్కొంటున్నారు.

**పరిశోధకులు ఏమన్నారంటే..?**

ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాలయంకి చెందిన ప్రొఫెసర్ డింగ్ డింగ్ మాట్లాడుతూ 10వేల అడుగులు నడవడం చురుగ్గా ఉన్న వ్యక్తులకు సరిపోతుందని.. కానీ, రోజుకు 7వేల అడుగులు నడవడం కూడా ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందన్నారు. ఇది సాధారణ వ్యక్తులకు కూడా సాధ్యమన లక్ష్యమని చెప్పారు. కేవలం 2వేల అడుగులు నడిచే వారి కంటే 4వేల అడుగులు నడిచే వారిలో మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు కనిపించాయన్నారు. కొన్ని సందర్భాల్లో.. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలున్న వారిలో 7వేల అడుగులకు మించి నడవడం వల్ల మేలు కలుగుతుందన్నారు. అయితే ఎక్కువ శాతం సమస్యలున్న వారిలో 7వేల అడుగులు నవడం ద్వారా మంచి ప్రయోజనాలు ఉన్నట్లు అధ్యయనంలో వెల్లడైందని తెలిపారు.

**పరిమితులపై పరిశోధకులు స్పందన..**

ఈ అధ్యయనంలో కొన్ని పరిమితులను సైతం పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా క్యాన్సర్, డిమెన్షియా వంటి అంశాల్లో వయసు ఆధారంగా విశ్లేషణలు తక్కువగా ఉండడం వల్ల కొంత ప్రభావం చూపిందని తెలిపారు. ఇప్పటికీ, రోజువారీ అడుగులను లెక్కించడం అనేది శారీరక వ్యాయామాన్ని కొలిచే సులభమైన మార్గమని పరిశోధకులు పేర్కొన్నారు. ఈ ఫలితాలు భవిష్యత్తులో ప్రజారోగ్య మార్గదర్శకాలను రూపొందించడంలో కీలకంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. నడకను ప్రోత్సహించేలా సాధ్యమైన, సమర్థవంతమైన పరిష్కారంగా ఈ అధ్యయనం నిలుస్తుందని పేర్కొంటున్నారు


# రోజూ గంటల తరబడి కూర్చుని పని చేస్తున్నారా..?

**కొన్నేళ్ల తర్వాత మీకు వచ్చే అనారోగ్య సమస్యలు ఇవే..!**

ప్రస్తుతం చాలా మంది గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాలే చేస్తున్నారు. ఒకప్పుడు శారీరక శ్రమ ఎక్కువగా చేసే ఉద్యోగాల్లో ఉండేవారు. మన పూర్వీకులు చేతి వృత్తులు, వృత్తి పనులు చేసేవారు. దీంతో వారికి రోజూ శారీరక శ్రమ ఉండేది. కానీ ఇప్పుడు అలా కాదు. ఎక్కడ చూసినా కంప్యూటర్లు వచ్చేశాయి. దీంతో మన పని చాలా తేలికైపోయింది. శారీరక శ్రమను మొత్తానికే తగ్గించేశారు. నూటికి 90 శాతం మంది కూర్చుని చేసే ఉద్యోగాలే చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు లేదా నైట్ షిఫ్ట్ అయితే రాత్రి నుంచి ఉదయం వరకు కూర్చుని గంటల తరబడి పనిచేస్తున్నారు. అయితే అంతా బాగానే ఉన్నా ఇలాంటి జీవన విధానం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. రోజూ శారీరక శ్రమ కచ్చితంగా ఉండాలని అంటున్నారు. రోజుకు 8 గంటల కన్నా ఎక్కువగా కూర్చుని పనిచేసే వారికి భవిష్యత్తులో పలు అనారోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు.

**వెన్నుపై భారం..**

రోజుకు 8 గంటలకన్నా ఎక్కువగా కూర్చుని పనిచేస్తే మన వెన్నెముక ఆకారం మారుతుందని వైద్య నిపుణులు అంటున్నారు. ఎక్కువ సేపు కూర్చుని ఉండడం వల్ల వెన్నెముక కండరాలు బలహీనంగా మారిపోతాయి. అలాగే పొట్ట, ఛాతి దగ్గర ఉండే



కండరాల పటుత్వం తగ్గిపోతుంది. ఆయా భాగాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగక వెన్నెముక ఆకారం పోతుంది. దీంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. అలాగే చూపులో కూడా తేడా వస్తుంది. దృష్టి తగ్గుతుంది. తలనొప్పి సమస్య అధికంగా వస్తుంటుంది. రోజూ శారీరక శ్రమ లేకుండా గంటల తరబడి కూర్చుని పనిచేసేవారికి కొన్ని సంవత్సరాలకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అలాంటి వారికి ముందుగా బీపీ వస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ ముప్పు పెరుగుతుంది. ఏదో ఒక సమయంలో గుండె పోటు వస్తుంది. ఫలితంగా ప్రాణాంతకం అవుతుంది. కనుక రోజూ శారీరక శ్రమ ఉండాలని అంటున్నారు.

**షుగర్ వచ్చే అవకాశం..**

గంటల తరబడి కూర్చుని పనిచేసేవారిలో కాళ్లలో రక్త నాళాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగక ఆయా భాగాల్లో రక్తం గడ్డ కడుతుంది. దీంతో వెరికోస్ వీన్స్ సమస్య వస్తుంది. అలాగే ఎక్కువ సేపు కూర్చుని పనిచేసేవారు అధికంగా బరువు పెరుగుతారు. శరీరంలో కొవ్వు చేరుతుంది. కండరాలు, ఎముకలు సైతం బలహీనంగా మారుతాయి. తీవ్రమైన నొప్పులు వస్తాయి. ఆయా భాగాలను కదిలించాలంటేనే నొప్పిగా ఉంటుంది. గంటల తరబడి కూర్చుని పనిచేయడం జీర్ణ వ్యవస్థపై కూడా ప్రభావం చూపిస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం కాదు. దీంతో అజీర్తి ఏర్పడుతుంది. ఇది మలబద్ధకానికి దారి తీస్తుంది. టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మానసికంగా ఒత్తిడి అధికంగా ఉంటుంది కనుక నిద్రపై ప్రభావం చూపిస్తుంది. నిద్ర సరిగ్గా పోలేకపోతుంటారు. డిప్రెషన్, ఆందోళన బారిన పడతారు.

**ఇలా చేయండి..**

ఆయా అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ కనీసం 30 నిమిషాల పాటు ఏదైనా తేలికపాటి వ్యాయామం అయినా చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే పనిచేసే సమయంలో వీలైనంత వరకు లేచి తిరిగే ప్రయత్నం.

# బిర్యానీ ఆకులు కేవలం వంటలకే కాదు..

**ఆరోగ్యపరంగా కూడా ఎంతో ఉపయోగపడతాయి.. ఎలాగంటే..?**

బిర్యానీ ఆకుల గురించి అందరికీ తెలిసిందే. మసాలా వంటకాలను వండినప్పుడు వీటిని ఎక్కువగా వేస్తుంటారు. బిర్యానీల్లోనూ వాడుతారు. దీంతో వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. బిర్యానీ ఆకులనే తేజ్ పత్తా అని హిందీలో పిలుస్తారు. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకులు ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఆకులను కేవలం వంటలకే కాకుండా మనకు కలిగే వ్యాధులను నయం చేసుకునేందుకు కూడా ఉపయోగించవచ్చు. ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో రోజులో ఎప్పుడైనా తాగుతుండాలి. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఈ ఆకుల్లో అనేక బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. బిర్యానీ ఆకుల్లో యూజినాల్, లినాలూల్, మైరిసిన్, యూకలిప్టోల్, ఫ్లేవనాయిడ్స్, కెఫియిక్ యాసిడ్, విటమిన్లు ఎ, సి, బి2, బి3, బి6, బి9, ఐరన్, మాంగనీస్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, జింక్, సెలీనియం అధికంగా లభిస్తాయి. వీటి వల్ల ఎన్నో రోగాలను నయం చేసుకోవచ్చు.

**మలబద్ధకం తగ్గుతుంది..**

బిర్యానీ ఆకులతో తయారు చేసే నీళ్లను తాగడం వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఈ ఆకుల్లో ఉండే యూజినాల్, సినియోల్ అనే సమ్మేళనాలు జీర్ణశక్తిని మెరుగు పరుస్తాయి. జీర్ణ రసాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి



ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం సైతం తగ్గుతుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బిర్యానీ ఆకుల్లో అనేక పాలిఫినాల్స్ ఉంటాయి. ఇవి ఇన్సులిన్‌ను శరీరం మెరుగ్గా శోషించుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో ప్రయోజనం కలుగుతుంది. షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు బిర్యానీ ఆకుల నీళ్లను తాగుతుంటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.

**వాపులు, నొప్పులకు..**

ఈ ఆకుల్లో ఉండే యూజినాల్, మైరిసిన్ అనే సమ్మేళనాలు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. దీంతో శరీరంలో ఉండే వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, తలనొప్పి ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. బిర్యానీ ఆకుల్లో ఎక్స్‌పెక్టోరెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో చేసిన నీళ్లను సేవిస్తుంటే గొంతు, ముక్కు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దీంతో దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముక్కు దిబ్బడ తొలగిపోతుంది. శ్వాసనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్లు సి, ఎ, జింక్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, గుణాలు ఉంటాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలు తగ్గేలా చూస్తుంది.

**ఒత్తిడి, ఆందోళనకు..**

బిర్యానీ ఆకుల్లో ఉండే లినలూల్ అనే సమ్మేళనం ఒత్తిడి హార్మోన్ల ప్రభావాన్ని తగ్గిస్తుంది. దీంతో డిప్రెషన్, ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను తగ్గించుకోవచ్చు. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. బిర్యానీ ఆకుల నీళ్లను తాగితే కిడ్నీలకు మేలు జరుగుతుంది. ఈ ఆకుల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో అధికంగా ఉండే ద్రవాలను బయటకు పంపిస్తాయి.

# చేతి,కాలి వేళ్లు వాచాయి.. సరిగ్గా రెండు నెలల్లోనే..

మన శరీరంలోని ప్రతీ అవయవం ఒకదానితో ఒకటి ఇంటర్ లింక్ అయి ఉంటాయి. ఓ అవయవం పాడైందంటే.. ఇందుకు సంబంధించిన సూచనలు శరీరంలో ఏదో ఒక చోట ఇన్ఫెక్షన్ల రూపంలో బయటపడతాయి. మనం వాటిని వీలైనంత త్వరగా గుర్తించి వైద్యం చేయించుకోవాలి. అశ్రద్ధ, ఆలస్యం చేస్తే ప్రాణాలే పోయే అకాశం ఉంది. తాజాగా, ఆస్ట్రేలియాకు చెందిన 55 ఏళ్ల ఓ వ్యక్తి చేతి, కాలి వేళ్లు బాగా వాచాయి. ఆ వాపు ఎంతకీ తగ్గకపోవటంతో అతడు ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడ ఓ షాకింగ్ విషయం బయటపడింది. అతడికి అరుదైన 'స్క్వామస్ సెల్ లంగ్ క్యాన్సర్' ఉన్నట్లు తేలింది. క్యాన్సర్ విషయం బయటపడ్డ కొన్ని రోజులకే అతడు చనిపోయాడు. ఈ క్యాన్సర్ మనుషులకు చాలా ఎక్కువగా వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఆ క్యాన్సర్ శరీరంలోని అన్ని బాగాలకు పాకుతుందని అన్నారు. మృతుడి కాలి, చేతి వేళ్లలోని ఎముకలు మొత్తం క్యాన్సర్ ట్యూమర్లతో పాడయ్యాయని వెల్లడించారు. స్క్వామస్ సెల్ లంగ్ క్యాన్సర్ శరీరంలోని మెదడు, వెన్నెముక, ఎముకలకు కూడా వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఆఖరికి ఎండ్రినల్ గ్లాండ్, లివర్‌కు కూడా వ్యాపిస్తుందన్నారు. లంగ్ క్యాన్సర్ కేసుల్లో 80 నుంచి 90 శాతం వరకు ఇవే ఉంటాయని అన్నారు. అయితే, ఈ క్యాన్సర్ నుంచి బయటపడ్డం చాలా కష్టమని అంటున్నారు. ఈ క్యాన్సర్ ఎక్కువ మందిలో కనిపించినా.. అది లేట్ స్టేజిలో మాత్రమే బయటపడుతుందని అన్నారు. అందుకారణంగానే ఆ క్యాన్సర్ నుంచి బయటపడ్డం చాలా కష్టమని అంటున్నారు. బతికున్నంత కాలం తక్కువ నొప్పితో బతికేలా చేయటం మాత్రమే సాధ్యపడుతుందని డాక్టర్లు చెప్పారు.

## మెదడుకు మేత



భూమిపై ఉన్న జీవకోటిలో మనిషిని ప్రత్యేకంగా నిలిపేది.. అతని మెదడు మాత్రమే! తనకున్న అదనపు అర్హత.. అతని తెలివితేటలే! వాటి సాయంతోనే.. అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని చూపుతున్నాడు. ఈ క్రమంలో మనిషి మనుగడలో 'మెదడు' కీలకంగా మారుతున్నది. తాజాగా, వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా.. 'మెదడు ఆరోగ్యం'పై 'హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్' కొన్ని సూచనలు చేసింది. వాటిని పాటిస్తే.. మెదడు ఆరోగ్యంతోపాటు మానసిక స్థితినీ మెరుగుపరుచుకోవచ్చు. బ్రెయిన్‌ను నిత్యం పనిచేయిస్తూనే ఉండాలి. అప్పుడే దానిలో కొత్తకొత్త కనెక్షన్లు పుట్టుకొస్తాయి. కాబట్టి.. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుతూ ఉండండి. క్రాస్‌వర్డ్స్, సుడోకు లాంటి ఫజిల్స్‌ను పూర్తిచేయడం, చదరంగా ఆడటం, వేరే భాష నేర్చుకోవడం.. ఇలా సరికొత్త సమాచారంతో మీ మెదడు కుస్తీ పడేలా చూసుకోండి. క్రమంతప్పని వ్యాయామం.. మీ శరీరంతోపాటు మెదడునూ కాపాడుతుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడిస్తే.. మెదడుకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుంది. ఇది బ్రెయిన్‌లో కొత్త న్యూరాన్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. వ్యాయామంతో రక్తపోటు, ఒత్తిడి కూడా తగ్గుతుంది. భోజనంలో అన్నిరకాల పదార్థాలు ఉండేలా చూసుకోండి. ఆకుకూరలు, బెర్రీలు, గింజలు, చేపలు, బీన్స్‌ను ఎక్కువగా తీసుకోండి. ఇవన్నీ మెదడు ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఒమేగా-3, ఫోలేట్, యాంటి ఆక్సిడెంట్లను అందిస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోండి. ముఖ్యంగా, మధ్య వయస్కులలో అధిక రక్తపోటు.. చిత్తవైకల్య ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి, బరువును నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ఆహారంలో ఉప్పును తగ్గించుకోండి. ఇక ధూమపానం, మద్యపానం కూడా మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగాకులో ఉండే నికోటిన్, మద్యంలో ఉండే కెఫీన్.. రక్త నాళాలపై ప్రభావం చూపుతాయి. వీటిని పక్కన పెట్టేస్తే.. బ్రెయిన్ బాగుంటుంది. భావోద్వేగాలతోపాటు నిద్రనూ జాగ్రత్తగా చూసుకోండి. ఆందోళన, నిరాశ, అలసట, దీర్ఘకాలిక నిద్రలేమి.. ఏకాగ్రతతోపాటు జ్ఞాపకశక్తినీ దెబ్బతీస్తాయి. మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజూ ఏడు నుండి తొమ్మిది గంటలపాటు కంటినిండా నిద్రపోండి. తలకు గాయం కాకుండా కాపాడుకోండి. ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు, క్రీడల సమయంలో తలకు దెబ్బతగలకుండా.. హెల్మెట్ ధరించండి. ఇలాంటి ఆరోగ్యకరమైన అలవాట్లు.. మెదడును సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతాయి.

## ఇంట్లోనే బీపీ చెక్ చేసుకుంటున్నారా? ఈ ముఖ్య విషయాలపై జాగ్రత్త.!

రక్తపోటు (బీపీ) చాలా మందికి సాధారణ సమస్యగా మారింది. దీనిని నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. అయితే, తరచూ హాస్పిటల్‌కి వెళ్లకుండానే, మనం ఇంట్లోనే బీపీ చెక్ చేసుకోవచ్చు. ముఖ్యంగా అధిక రక్తపోటు లేదా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు రెగ్యులర్‌గా బీపీ చెక్ చేసుకోవడం తప్పనిసరి. అయితే, ఇంట్లో బీపీ సరిగ్గా కొలవాలంటే పాటించాల్సిన కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

సరైన బీపీ యంత్రాన్ని ఎలా ఎంచుకోవాలి

బ్రాచియల్ కఫ్ తీసుకోండి. ఇది మణికట్టు కఫ్ కంటే మీకు మరింత ఖచ్చితమైన రీడింగ్ ఇస్తుంది.

ఆటోమేటిక్ మానిటర్ తీసుకోవడం ఉత్తమం.

మెమోరీ ఉన్న మానిటర్ తీసుకోండి. ఇది పాత రీడింగ్‌లను సేవ్ చేస్తుంది.

కఫ్ మీ చేయికి సరిగ్గా సరిపోయేలా చూసుకోండి.

పరికరం కరెక్ట్‌గా పని చేస్తుందో లేదో చెక్ చేయండి. ఒకసారి డాక్టర్ వద్ద లేదా ఫార్మసీలో సరిచూసుకోండి.

బీపీ చెక్ చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

బీపీ చెక్ చేసే 30 నిమిషాల ముందు ధూమపానం చేయడం, టీ/కాఫీ తాగడం, లేదా వ్యాయామం చేసే అలవాటు మానుకోండి.

ఐదు నిమిషాలు ప్రశాంతంగా కూర్చొని విశ్రాంతి తీసుకోండి.

సరిగ్గా కూర్చొని బీపీ చెక్ చేసుకోవాలి. వెన్ను నిటారుగా ఉంచండి,



# ఈ వంటకాలు యమాటేస్ట్ గురూ..



1904లో హిందూ సుందరి పత్రికా సంపాదకులు సత్తిరాజు సీతారామయ్య గారు వంటలక్క అనే పుస్తకంలో 'సుర్మాలాడూ' అనే వంటకాన్ని వివరించారు. ఇది చూర్మాలడ్డూ అనే గుజరాతీ వంటకానికి తెలుగు రూపం కావచ్చు. చూర్మా అనేది చూర్ణాన్ని బట్టి వచ్చిన పేరు! రోటీల్ని మెత్తగా చూర్ణం చేసి పాలకోవా, బెల్లం, ఏలకులపొడి వగైరా కలిపి నేతితో లడ్డూ కడితే అదే చూర్మాలడ్డూ! తెలుగు సుర్మాలడ్డూలకూ దీనికీ కొంత తేడా ఉంది: మన ఆహారంలో రోటీలకు ప్రాధాన్యత తక్కువ కాబట్టి రోటీలను విరిచి దంచే ప్రక్రియకు బదులుగా కొత్త ప్రక్రియలో సుర్మాలడ్డూ తయారు చేశారు. తెలుగు వారి స్వంత లడ్డూ ప్రక్రియ ఇది. వంటలక్క పుస్తకంలో ఈ 'సుర్మాలాడూ' తయారీ గురించి వివరంగా ఉంది: మొదట పంచదార/బెల్లం పాకం పట్టుకోవాలి! కాగిన పాలను ఈ పాకంలో పోసి అవి చిక్కబడి, తడంతా ఇగిరి పోయేంత దాకామరిగిస్తే, పాత్రలో తియ్యని పాలకోవా మిగులుతుంది. ఇంకో భాండీలో శనగపిండి తీసుకుని కొద్దికొద్దిగా నెయ్యి వేస్తూ ఎర్రపడేలా వేగించి, ఇందులో ఈ పాలకోవాని కలిపి నేతితో లడ్డూలు కట్టుకోవాలి. రుచి, పరిమళాల కోసం ఏలకుల పొడి, పచ్చకర్పూరం, పటిక బెల్లం, జీడిపప్పు వగైరా కలుపుకోవచ్చు. నువ్వులు లేదా గసగసాలు అద్దుకోవచ్చు! పాలకోవాని పిండినీ కలిపి తయారు చేసిన లడ్డూ ఇది! లడ్డూలకు తొలి రూపం 'చూర్మాలడ్డు'యే కావచ్చు. భారతీయ తీపి సంప్రదాయానికి మధుర మణి లాంటిది చుర్మాలడ్డూ! గోధుమ పిండి, నెయ్యి, బెల్లం, సుగంధ ద్రవ్యాలు కలిసిన లడ్డూ ఇది! తెలుగువారు అదనంగా పాలకోవాని చేర్చటం గమనార్హం! మహారాష్ట్రులు చపాతీలడ్డూ లేదా రోటీ లాడూ అంటారు వీటిని. బీహార్, ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్ రాష్ట్రాల్లో వీటిని 'చూరి' అని పిలుస్తారు! రొట్టెని చిన్న ముక్కలుగా విరిచి, నేతిలో వేగించి, బెల్లంతో కలిపి దంచి లడ్డూలు కడతారు. రాజస్థాన్‌లో 'బాటీలు' అనే నిప్పులమీద కాల్చిన గోధుమ పిండి బంతుల్ని, దాల్ అనే పప్పుకూరనీ, చూర్మా లడ్డూనీ కలిపి ఒక ప్లేటులోవడ్డిస్తారు. 'దాల్ బాటీ చుర్మా' అనేది త్రిమూర్తుల్లా రాజస్థాన్‌లో వాడుక పదం! గుప్తుల కాలంలో కూడా ఇవి ప్రసిద్ధి చెందిన కాంబినేషన్! మేవార్ రాజ వంశీకులు 'దాల్ బాటీ చుర్మా'ని వాడకంలోకి తెచ్చారని చరిత్ర. ఈ ఆహారత్రయంవండటం తేలిక. యుద్ధకాలంలో ఒక చోటునుండి ఇంకో చోటుకు తరలించటానికి అనువుగా ఉంటాయి. వీటిలో దాల్ తయారు చేయటానికి కంది పప్పు, పెసరపప్పు, మినప్పప్పు, శనగపప్పు, మసూరు(ఎర్ర)పప్పు లను విడివిడిగా దోరగా వేయించి అన్నీ కలిపితే దాన్ని రాజస్థానీయులు 'పంచమేల్ దాల్' అంటారు. దాంతో పప్పుకూర వండుతారు. నలుడు పాకదర్పణంలో పంచ రత్నాల పప్పు అన్నాడు దీన్ని. భీముడు ఈ ఐదు రకాల పప్పుల్నీ కలిపి నెయ్యి వేసి వండాడని ప్రతీతి! రోజువారీగా మన ఇళ్లలో కూడా కేవలం కందిపప్పుతోనో పెసరపప్పుతోనో కాకుండా పంచరత్నాలతో పప్పు వండుకోవటం ఆరోగ్యదాయకం! కొబ్బరి లౌజు లడ్డూలు, మినపసున్ని ఉండలు, మరమరాల ఉండలు, వేరుశనగ పప్పు ఉండలు, బూందీ లడ్డూ, తొక్కుడు లడ్డూ, పూస మిఠాయి లడ్డూ, నువ్వుండలు, ఓట్సు లడ్డూలు ఇలా ఎన్నో లడ్డూలు ఇప్పుడొచ్చాయి. చుర్మాలడ్డూ వాటన్నింటి కన్నా ప్రాచీనం! రాజస్థానీయులు ఇప్పుడు పూరీ వత్తి, చాకుతో డైమండ్ ఆకారంలో కోసి నూనెలో వేగించి దంచి చూర్మాలు చేస్తున్నారు. పిండిని గుండ్రంగా బంతిలా చేసి నిప్పుల మీద పొర్లించి, పైబెరడు వలిచేస్తే అదే బాటీ. ఉడికిన పంచమేల్ పప్పులో కూరగాయ ముక్కలు, ఉల్లిపాయలు, వగైరా కలిపి కొంతసేపు ఉడకనిచ్చి తాలింపుపెట్టిన దాల్‌తో ఈ బాటీల్ని నంజుకుంటూ మధ్యమధ్య చుర్మాలడ్డూ తియ్యగా కొరుక్కొంటూ... ఆహారాన్ని ఇలా కూడా ఆస్వాదిద్దాం!

### బ్రెడ్ ఉప్మా

కావలసిన పదార్థాలు: బ్రెడ్-మూడు ముక్కలు, నూనె, నీళ్లు, ఉప్పు- తగినంత, ఆవాలు-అర స్పూను, మినప్పప్పు-అర స్పూను, కరివేపాకు రెబ్బలు-రెండు, కొత్తిమీర తరుగు-రెండు స్పూన్లు, అల్లం పేస్టు-ముప్పావు స్పూను, పచ్చి మిర్చి ముక్కలు-అర స్పూను, ఉల్లి ముక్కలు-పావు కప్పు, టమాటా ముక్కలు-అర కప్పు, పసుపు-కాస్త, కారం-అర స్పూను, చక్కెర - అర స్పూను, నిమ్మరసం-అర స్పూను. తయారుచేసే విధానం: బ్రెడ్డును చిన్న ముక్కలుగా కట్ చేసి, ఓ ప్యాన్‌లో రెండు వైపులా కరకరలాడేలా వేయించాలి. అదే ప్యాన్‌లో కాస్త నూనె వేసి జీడిపప్పును దోరగా వేయించి, పక్కన పెట్టాలి. ఆ నూనెలోనే ఆవాలు, మినప్పప్పు వేయించాలి. కాస్త రంగు మారాక కరివేపాకు, ఇంగువ, అల్లం పేస్టు జతచేయాలి. ఆ తరవాత టమాటాలు, పసుపు, ఉప్పు, చక్కెర చేర్చి కలపాలి. టమాటాలు కాస్త మెత్తబడ్డాక రెండు స్పూన్ల నీళ్లని కలిపి అంతా దగ్గరయ్యాక బ్రెడ్డు ముక్కలు, జీడిపప్పు కూడా చేర్చి, బాగా కలిపి స్టవ్ కట్టేయాలి. కొత్తిమీర తరుగు పైన చల్లితే సరి.

### ఝాల్‌ముఠి

కావలసిన పదార్థాలు: ముర్మురాలు-రెండు కప్పులు, ధనియాల పొడి- స్పూను, మిరియాల పొడి- స్పూను, కారం-స్పూను, గరం మసాలా - పావు స్పూను, ఆమ్‌చూర్-స్పూను, ఉప్పు-స్పూను, వేయించిన పల్లీలు - పావు స్పూను, ఉల్లి, టమాటా, కీరా, పచ్చి మిర్చి, ఉడికించిన ఆలు ముక్కలు-ముప్పావు కప్పు, అల్లం ముక్కలు-స్పూను, నూనె-స్పూను, నిమ్మరసం - స్పూను, కొత్తిమీర తరుగు- రెండు స్పూన్లు. తయారుచేసే విధానం: ఓ పాన్‌లోని ముర్మురాలు వేయించి స్టవ్ ఆపేయాలి. ధనియాల పొడి, మిరియాల పొడి, కారం, గరం మసాలా, ఆమ్‌చూర్, ఉప్పు, వేయించిన పల్లీలు, కూరగాయల ముక్కలు వేసి స్పూను నూనెని జతచేసి అంతా కలిసేలా చూడాలి. అల్లం ముక్కలూ వేయాలి. నిమ్మరసాన్ని పిండి అంతా బాగా కలిపి కొత్తిమీరను చల్లితే బెంగాలీ ఝాల్‌ముఠి తయారు. మన భేల్‌పురి కంటే ఇది కాస్త కారం ఎక్కువగా ఉంటుంది.

# వర్షాకాలం.. స్పైసీగా ఇలా పునుగులు చేస్తే.. లొట్టలేసుకుంటూ తింటారు.!



వర్షాకాలంలో చాలా మందికి వేడివేడిగా పునుగులు తినాలని ఉంటుంది. అయితే, బయట దొరికే పునుగులు కాకుండా ఇంట్లోనే ఇలా పునుగులు చేస్తే టేస్ట్ సూపర్‌గా ఉంటుంది. ఇంకెందుకు ఆలస్యం.. స్పైసీగా పునుగులను ఎలా చేయాలో?వాటికి కావాల్సిన పదార్థాలు ఏంటో తెలుసుకుందాం..

కావలసిన పదార్థాలు:
ఇడ్లీ పిండి - 1 కప్పు మైదా -½ కప్పు, ఉప్పు - తగినంత, వంట సోడా -½ టీస్పూన్, వెల్లుల్లి కారం లేదా కూరల్లో వేసే కారం - రుచికి తగినంత, నెయ్యి - తగినంత, నూనె - వేయించడానికి సరిపడా.

తయారీ విధానం: ఒక గిన్నెలో ఇడ్లీ పిండి, మైదా, ఉప్పు, వంట సోడా వేసి బాగా కలపండి. పిండి మృదువుగా ఉండేలా కొద్దిగా నీరు వేసుకుంటూ కనీసం 5 నిమిషాలు కలుపుతూ ఉండండి. ఇలా చేయడం వల్ల పునుగులు గట్టిగా కాకుండా వుంటాయి. తర్వాత ఈ మిశ్రమాన్ని మూతపెట్టి 5 నిమిషాలు పక్కన పెట్టండి. ఇప్పుడు కడాయిని స్టవ్ మీద పెట్టి మంటను మీడియం ఫ్లేమ్‌లో ఉంచి తగినంత నూనె వేసి వేడి చేయండి. నూనె వేడి అయ్యేలోగా మిశ్రమాన్ని మరోసారి కలిపి, మిశ్రమాన్ని కొద్ది కొద్దిగా తీసుకుని కడాయిలో పునుగులుగా వేయండి. రెండు వైపులా బంగారు రంగు వచ్చే వరకూ వాటిని వేయించాలి. వేగిన పునుగులను టిష్యూ పై వేయండి, తద్వారా అదనపు నూనె తొలగిపోతుంది. కారం మిక్స్ చేయడం: వేగిన పునుగులను తీసి ఓ గిన్నెలో పెట్టండి. అందులో ఒక టీ స్పూన్ వెల్లుల్లి కారం (లేదా కూరల్లో వేసే కారం) , ఒక టీ స్పూన్ నెయ్యి వేసి బాగా కలపండి. మిగిలిన పునుగులకూ ఇదే విధంగా కారం-నెయ్యి కలపవచ్చు. ఇలా రుచికరమైన, స్పైసీ పునుగులు యారుచేసుకోండి. చట్నీతో లేదా అలాగే వేడి వేడిగా వీటిని తింటే సూపర్‌గా ఉంటుంది.

చిట్కాలు: ఇడ్లీ పిండికి మైదా కలపడం వల్ల పులియబెట్టే అవసరం తక్కువగా ఉంటుంది. ఇడ్లీ పిండి లేకుంటే, పూర్తిగా మైదాతో కూడా ఈ పునుగులు చేయవచ్చు. కానీ అప్పుడు పిండిని కనీసం 1%-%2 గంటలు నానబెట్టాలి. నూనెను తగినంత మాత్రమే వేడి చేయండి. ఎక్కువ వేడి చేస్తే పునుగులు బయటనే వేగిపోయి లోపల ముద్దగా ఉంటాయి. రుచిని మెరుగుపరచాలంటే ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, కరివేపాకు, జీలకర్ర వంటివి పిండిలో కలపవచ్చు.

# ఆహా ఏమిరుచి.. గుమ్మడి ఇగురు కూర ఇలా చేస్తే ఇక మీరు..

దండిగా వండి గొప్ప పసిండగరిటె
వేఁడివేఁడి, వడ్డించె వేఁడివేఁడి,
నాతి కూష్మాండఖండ కాండంబు లొకతె"

దామరల వెంగళ భూపాలుడు తెలుగు వంటకాలను అత్యధికంగా ప్రస్తావించిన 'బహులాశ్వచరితం'లో పద్యం ఇది. చింత పండు, మిరియాలపొడి, ఉప్పు, బెల్లం కలిపి దండిగా మగ్గించిన గుమ్మడికాయ ఇగురు కూరని వేడివేడిగా వేడి వేడి, బంగారు గరిటెతో వడ్డించారట! మనిషి శాకాహారానికి అలవాటు పడ్డాక మొదటగా వండుకున్నది ఇగురు కూరనే! కొన్ని వేల ఏళ్ళ ప్రాచీనత ఇగురుకూరకు ఉంది! ఒక్కో ఆహార ద్రవ్యం రుచిని తెలుసుకుంటూ, వాటితో ఇగురుకూరలు వండుకుంటూ వచ్చాడు మనిషి! కానీ, ఇప్పట్లా అమితంగా అల్లం వెల్లుల్లి పేస్టు, నూనె, చింతపండు అధిక రసగతాలను మేళవించకుండా సహజంగా వండిన ఆరోగ్యకరమైన కూర ఇగురుకూర. రాయలవారు ఆముక్తమాల్యదలో "ముకు మంద్రై యేర్చు నావం జిగుర్కొను పచ్చళ్లు" అంటూ, ఇగురుకూరలో కొద్దిగా ఆవపిండి కలిపితే దానిఘాటుకు జలుబు నీళ్ళు వదిలి పోయి, ముక్కుమందులా పనిచేస్తుందని చెప్పాడు.



క్రీడాభిరామంలో వల్లభరాయుడు 'ఇగురావకూర' గురించి ప్రస్తావించాడు. 'తరుణం సర్షపశాకం' అనే ప్రయోగాన్ని బట్టి ఆవకూర అంటే లేత ఆవ ఆకులతో వండిన కూర అని, ఉత్తరాదివారు రోటీల్లో నంజుకోవటానికి ఆవాకుల కూర వాడతారనీ ఆచార్య తిరుమల రామచంద్ర రాశారు. కానీ, ఆవాకులతో కూర వండే అలవాటు తెలుగు వారికి ఏనాడూ లేదు. అవి వాతం చేస్తాయని భోజనకుతూహలం గ్రంథం పేర్కొంది! ఈ పద్యంలో గుమ్మడికాయ కూరనిదండిగా అంటే ఇగురించి వండినట్టు పేర్కొన్నారు. తడంతా పోయి, కూరమెత్తగా దగ్గర కొచ్చేదాకా మగ్గించింది ఇగురుకూర! తాలింపు కూర అనీ పిలుస్తారు. ఒక కిలో కూరగాయ ముక్కలకు రెండు టేబుల్ స్పూన్ల నూనె (30 ఎం.ఎల్) సరిపెట్టాలి! 'ఇగ్.. చిగ్' అని రెండు మూలద్రావిడ ధాతు వులున్నాయి. 'ఇగ్' లోంచి ఇగురు (ఇగిరి పోవ టం, మొగ్గ తొడగటం), 'చిగ్' లోంచి చిగురు (మారాకు వేయటం) ఏర్పడ్డాయి. తెలుగులో ఇగురుని కన్నడంలో 'ఇగరు' అంటారు. "ఒకరికి ఇగురుకూర ఇష్టం, ఒకరికిపులుసు కూర ఇష్టం"గా కాకుండా మనుషులు ఐకమత్యంగా ఉండాలని సామెత. మిరప కాయలు మనకు పరిచయం అయ్యేవరకూ పులుసు కూరలు విందు భోజనాలకే పరిమితంగా ఉండేవి. తమిళంలో పోరియల్, కన్నడంలో పల్య, మలయాళంలో 'పురట్టి', తెలుగులో పొరటు, హిందీలో 'సబ్‌జీ' ఇలా ఇగురుకూర్లని పిలుస్తారు. దుంపకూరలు, ములక్కాడల్లాంటి కఠిన పదార్థాల్ని నీళ్ళలో ఉడికించి, తర్వాత కొద్దిగా నూనె వేసి మగ్గబెట్టాలి. వంకాయ, బెండకాయ లాంటి కూరల్ని ఉడికించకుండానే మగ్గబెట్ట వచ్చు! ఎక్కువగా నీరుండే బీర, సొర, పొట్ల, కాకర, దొండ లాంటి కూరగాయల్ని ఉప్పు వేసి పిసికి నీరు పిండేసి తక్కువ నూనెలో మగ్గబెట్టాలి. కోమలమైన ఒక ఆడపిల్లని 'ఇగురుబోడి' అన్నట్టే, కూరగాయల కోమలత్వం చెడకుండా వండే కూరని ఇగురుకూర అంటారు.

## శాకనాయకం... వంకాయ



సహనం, పరిపక్వత ప్రేమలకు వంకాయ ప్రతీక! తెలుగింట పెళ్లిళ్ళలో వంకాయకూర తప్పనిసరి కాబట్టి, పితృకార్యాల్లో వండరు. ప్రహ్లాదుడు ఉగ్రనరసింహుని శాంతింప చేసేందుకు వంకాయకూర సమర్పించాడట! వార్తాకి అనే గ్రామదేవత ఆరాధన కూడా ఉంది. వార్తాకం అంటే వంకాయ. వంకాయ వ్రతం కూడా ఉంది. వంగపువ్వు పూయగానే శుభదినం అని దీపారాధన చేస్తారు. 'క్షేమకుతూహలంలో' క్షేమశర్మ శాకజాతులన్నింటిలో వంకాయను శాక నాయకం అనీ, కూరగాయల్ని చెప్పేటప్పుడు వంకాయతో మొదలు పెట్టాలనీ అన్నాడు. వంకాయలేని భోజనం, తొడిమలేని వంకాయ, తగినంత నూనె, ఇంగువ లేని వంకాయకూర వ్యర్థాలన్నాడు. అమెరికాలో మొన్నమొన్నటి దాకా వంకాయని క్రోటన్ మొక్కగానే పెంచారు. ఉమ్మెత్త జాతికి చెందిందని తినటానికి జంకే వారు. కూరగాయల్ని గ్రాహ్యశాకం (తినదగినవి), విరుచ్యసంయోజిత శాకం (పరిపక్వమృదుత్వం కలిగినవి), అగ్రాహ్యశాకం (తినటానికి పనికి రానివి) అని మూడు రకాలుగా వర్గీకరించారు! వంకాయ విరుచ్యసంయోజిత శాకం! వంకా యకూరని ఎన్ని రకాలుగా వండుకోవచ్చో క్షేమకుతూహలం పాకశాస్త్ర గ్రంథం వివరించింది. వంకాయ ముక్కల్లో పులిసిన గంజి పోసి తేలికగా ఉడికించి, అల్లం, ధనియాల పొడి, పసుపు చేర్చి, నేతితో ఇంగువ తాలింపు పెట్టిన వంకాయకూర జీర్ణశక్తిని కలిగిస్తుంది. పులిసిన గంజి వంకాయ మృదుత్వాన్ని పెంచి, అల్లం ధనియాల సహకారంతో చెక్కలా బిగుసుకు పోయిన పొట్టలో కూడా ఆకలిని రేకెత్తిస్తుంది. ఒక భాండీలో కొద్దిగా నూనె తీసుకుని వంకాయ ముక్కల్ని తరిగి వేసి, ఇంగువ కరిగించిన నీళ్లు కూడా పోసి మూతబెట్టి మగ్గనిచ్చి మిరియాలపొడి వగైరా చేర్చి వంకాయ కూర చేసుకోవచ్చు. ఆకుపచ్చ వంకాయల్ని సన్నగా పొడవుగా తరిగి ఇంగువ వేగించిన ఆవనూనె పట్టించి తగినంత మిరియాలపొడి వేసి వండిన వంకాయ కూర జీర్ణశక్తిని పెంచుతుంది. వంకాయని చిన్న ముక్కలుగా తరిగి శొంఠి, ధనియాలు, జీలకర్ర, మిరియాలను వేగించి దంచిన పొడిని తగినంత కలిపి ఇంగువ తాలింపు పెట్టి వండిన వంకాయ కూర వాత వ్యాధుల్లో మంచిది. వంకాయ తొడిమని ఉంచి నిలువుగా నాలుగు పక్షాలుగా కోసి ఇంగువ వేసిన నేతితో మగ్గబెట్టి, చుక్కకూర సైంధవలవణం, మిరి యాలపొడి వగైరా కలిపి వండిన వంకాయ గుత్తికూర రోటీలతో నంజుకోవటానికి బావుం టుంది. పూర్వజన్మ సుకృతం ఉన్నవారికే ఇది దొరుకుతుంది. ఇలాగే మామిడిగుజ్జు కలిపి వండిన వంకాయ మామిడి కూర తింటే, చాలాసేపు ఆ రుచి నాలుకమీదే నిలిచి ఉంటుంది. కమ్మటి నెయ్యి వేసి వంకాయ ముక్కలు మగ్గబెట్టి, రుబ్బిన బియ్యపు పిండి, కొబ్బరి తురుము కలిపి వండిన వంకాయ కూర కడు పులో జఠరాగ్నిని కార్చిచ్చులా రగిలిస్తుంది! భాండీలో కొద్దిగా నూనె తీసుకుని వంకాయ ముక్కలు వేసి మెత్తబడేలా కాసిన్ని నీళ్లు పోసి ఉడికించి, ఇంగువ, నిమ్మరసం, అల్లం ఇతర సుగంధ ద్రవ్యాల గ్రేవీ, సైంధవలవణం కలిపి వండిన కూర భగవంతుడికి నైవేద్యం పెట్టదగినదిగా ఉంటుందన్నాడు. వంకాయని నిప్పులపైన కాల్చి ఇంగువ, సైంధవలవణం, సుగంధద్రవ్యాలు కలిపిన వంకాయ బజ్జిపచ్చడిని భటిత్రికం అంటారు! ఇందులో పెరుగు కలిపినది పెరుగుపచ్చడి, చింతపండు రసం కలిపినది పచ్చిపులుసు. వంకాయ గురించిన అనేక విశేషాలు క్షేమ కుతూహలంలో ఉన్నాయి. కేవలం అల్లంవెల్లుల్లి పేస్టు, టమాటాలతో సరిపెట్టకుండా ప్రాచీన పద్ధతిలో ఆరోగ్యదాయకంగా వంకాయని వండుకుంటే అందరూ నిర్భయంగా తినవచ్చు.

### పనీర్ ఖీర్

కావలసిన పదార్థాలు: కిస్మిస్ - స్పూను, పాలు - మూడు కప్పులు, చక్కెర - పావు కప్పు, పనీర్ తురుము - అర కప్పు, యాలకుల పొడి - పావు స్పూను, నెయ్యి - స్పూను, జీడిపప్పులు - అయిదు.
తయారుచేసే విధానం: ఓ పెద్ద బాణలిలో నెయ్యి వేసి జీడిపప్పు, కిస్మిస్‌ను దోరగా వేయించాలి. ఇందులోనే పాలు పోసి, తక్కువ మంటమీద మరిగించాలి. పాలు దగ్గరగా అవుతుంటే చక్కెర, పనీర్‌ను కలపాలి. అయిదు నిమిషాలు మరిగించి, స్టవ్ కట్టేయాలి. యాలకుల పొడి కలిపితే పనీర్ ఖీర్ తయారు.

### గుమ్మడి, పాలకూర స్పగెట్టీ

కావలసిన పదార్థాలు: తియ్య గుమ్మడికాయ ముక్కలు - రెండు కప్పులు, స్పగెట్టీ - 200 గ్రాములు, ఆలివ్ ఆయిల్ - పావు కప్పు, వెల్లుల్లి రెబ్బలు - మూడు, పాలకూర - కట్ట, చిల్లీ ఫ్లేక్స్ - స్పూను, నిమ్మరసం - స్పూను, ఉప్పు, మిరియాల పొడి - తగినంత, వాల్‌నట్స్ ముక్కలు - పావు కప్పు.
తయారుచేసే విధానం: తియ్య గుమ్మడి ముక్కల్ని, స్పగెట్టీని వేరువేరుగా ఉడికించి, నీటిని వడగట్టి పక్కనపెట్టుకోవాలి. మందపాటి బాణలిలో నూనె వేసి పాలకూర, వెల్లుల్లిని వేయించాలి. చిల్లీ ఫ్లేక్స్ కూడా కలపాలి. గుమ్మడి ముక్కల్నీ జతచేయాలి.

# భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రులు మండప కర్ర పూజ



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెన్ / సెప్టెంబర్ 14/ అక్షరం న్యూస్ -
జై దుర్గమ్మ కి జై, జై జై దుర్గమ్మ అంటూ నినాదాలు చేస్తూ ఆదివారం భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రులు మండప కర్ర పూజ చేసి కొబ్బరికాయ లు కొట్టి హారతులు ఇచ్చినారు. గాజుల రాజం బస్తీ లోని తేజ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల కర్ర పూజ జరిగింది, ప్రత్యేక అతిధి మాజీ కౌన్సిలర్, సిపిఐ 3 టౌన్ ఏరియా కార్యదర్శి ఏం డీ యూసుఫ్, సిపిఐ 24 వార్డ్ శాఖ కార్యదర్శి గడ్డం ప్రభాకర్, గడ్డం. సతీష్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఉదయం 8 గంటలకు ముహూర్థం లో నిష్టగా కర్ర పూజ చేసినారు. ఈ పూజ కార్యక్రమం లో తేజ, లలిత్, నరేష్, వంశీ క్రిష్ణ, నాగార్జున, నవీన్ కుమార్, రాజేష్, రమేష్, భాను చందర్, చందు, పవన్ ఆదిత్య, సందీప్, చింటు, విక్రమ్, హరీష్, గడ్డం. వీర స్వామి, దొంగరి. రాజ రామ్ తది తరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609